నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
28 బుధవారం ఆగస్టు 2024 పేజీలు 08

## ఎమ్మెల్యేను విమర్శించడం బంగారు రెడ్డికి తగదు

### బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డిని విమర్శించడం బంగారురెడ్డికి తగదని టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ సూచించారు. మంగళవారం ఆయన ఈ విషయమై మాట్లాడుతూ ప్రొద్దుటూరు ప్రజల మద్దతుతో ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తి నంద్యాల వరదరాజుల రెడ్డి అని, వరదరాజుల రెడ్డి కుటుంబం వారే అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని వైసీపీ నాయకుడు బంగారు రెడ్డి విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదు అని హెచ్చరించారు. గత వైసిపి ప్రభుత్వంలో 5 సంవత్సరాలలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో అరాచకాలు, దౌర్జన్యాలు, దోపిడీలు, అక్రమ అరెస్టులు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వాన్నిది అన్నారు. ప్రొద్దుటూరులో కూడా గుట్కా, మట్కా, క్రికెట్ బెట్టింగ్, ల్యాండ్ మాఫియా, నందం సుబ్బయ్యను చంపిన వ్యక్తులు వైసిపి వారని విమర్శించారు. ప్రొద్దుటూరులో 4లో




## జిల్లాలో చట్టబద్ధంగా, పారదర్శకంగా ఇసుక సరఫరా..!

### జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

కడప, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇసుక పంపిణీ విధానం జిల్లాలో చట్టబద్ధంగా, సజావుగా, సులభతరంగా సాగేలా పటిష్టమైన చర్యలు చేయపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో.. జేసీ అదితి సింగ్ తోకలిసి.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఇసుక రవాణా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన ఉచిత ఇసుక విధానంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా పంపిణీ జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ నెల 22వ తేదీన ఇసుక రవాణా కాంట్రాక్టర్లు, జిల్లా రవాణా శాఖ అధికారులు, మైనింగ్ అధికారులతో.. కలిసి ఇసుక స్టాక్ పాయింట్ నుండి వినియోగదారుని ఇంటి వరకు ఇసుకను సరఫరా చేసేందుకు రవాణా చార్జీలను నిర్ణయించడం జరిగిందన్నారు. టన్ను ఇసుకను స్టాక్ పాయింట్ నుండి వినియోగదారుల ఇంటి వరకు చేర్చేందుకు కిలోమీటరుకు రూ.9 ల చొప్పున రవాణా చార్జీలను నిర్ణయించడం జరిగిందన్నారు.ఇసుక పంపిణీ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం.. ఇసుక నిర్వహణ చార్జీలను మాత్రమే తీసుకుంటోందని, ప్రజలపై ఎలాంటి పన్ను భారం మోపడం లేదన్నారు.జిల్లా యంత్రాంగం నిర్ణయించిన ఇసుక రవాణా చార్జీలను అతిక్రమించి అదనపు ఛార్జీలను వసూలు చేస్తే.. టోల్ ఫ్రీ నెం : 08562 246344 (జిల్లా కలెక్టరేట్ లోనికంట్రోల్ రూమ్) కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు.జిల్లాలో ప్రస్తుతం ఇసుక అందుబాటులో ఉన్న ఎర్రబల్లి (వీ.ఎన్ పల్లిమండలం) కే.వెంకటాపురం (కొండాపురం మండలం), పి అనంతపురం (కొండాపురం మండలం), జ్యోతి (సిద్దవటం మండలం),



పగడాలపల్లి (పెండ్లిమర్రి మండలం) మొదలైన 5 స్టాక్ పాయింట్ల నుండి ఇసుక సరఫరా జరుగుతోందన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేసినా, ఇసుకను బ్లాక్ మార్కెట్ చేసినా ఎవరిని ఉపేక్షించేది లేదని, చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై ప్రతి మండల ఎమ్మార్వో, ఎంపీడీవోలు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో తో సమన్వయం చేసుకుంటూ వెళున్నామన్నారు. ఇసుక రవాణాలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా, ఇసుక డిపోల వద్ద ట్రాన్స్పోర్ట్ వాహనాల క్యూ అధికంగా లేకుండా ప్రజలకు పారదర్శకంగా అందిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో శాండ్ రాయల్టీ ఇన్స్పెక్టర్ విమలమ్మ, డిటీసీ మీరా ప్రసాద్, శాండ్ స్టాక్ స్పెషల్ ఆఫీసర్ సురేష్ కుమార్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు

వార్త లోపలి పేజీల్లో...

## పులివెందుల చీని వ్యాపారస్తుల సిండికేట్‌ను అరికట్టండి

### చీని రైతులను ఆదుకోండి - మార్కెట్లో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించండి

### పులివెందుల చీని కాయల మండిని సందర్శించిన సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర



పులివెందుల,మేజర్ న్యూస్ : పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న చీనీ కాయల మండీని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర సందర్శించారు ఈ సందర్భంగా అక్కడి రైతులతో మార్కెట్ నిర్వాహకులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ వేలంపాట నిర్వహిస్తున్న వ్యాపారస్తులు బయట నుంచి వేలంపాట ఎవరిని వెయ్యకుండా అడ్డుకుంటున్నారని వ్యాపారస్తులంతా సిండికేట్ గా చేరి రైతులకు నష్టం చేకూరుస్తున్నారని మార్కెట్ మొదలైనప్పుడు సూటు లేదు గేటు లేదని ప్రచారం చేసి ఇప్పుడు లక్షకు 8000 రూపాయల కమిషన్ ను రైతుల నుంచి వసూలు చేస్తున్నారని, లక్షకు 700 రూపాయలు మార్కెట్ కమిటీ వసూలు చేస్తుందని దీని ద్వారా రైతులను దోచుకుంటున్నారని అదేవిధంగా సుదూర ప్రాంతాల నుంచి మార్కెట్కు వచ్చే రైతులకు మార్కెట్లో కనీస సౌకర్యాలు కల్పించలేదని రైతులకు విశ్రాంతి గదులు భోజనం క్యాంటీన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే వే బ్రిడ్జిని సరిగా నిర్వహించడం లేదని తద్వారా రైతులు మార్కెట్కు దూరంగా ఉన్న వే బ్రిడ్జిల కోసం వెళ్లవలసి వస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జరగాల్సిన వేలంపాట వ్యాపారస్తుల నిర్వహిస్తున్నారని 4లో

## అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట

### జెసిబితో గుంతలు తీసి దారిలు మూత

### వల్లూరు ఎస్సై సంజీవ రాయుడు



వల్లూరు, మేజర్‌న్యూస్: అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ సంజీవ రాయుడు అన్నారు, వల్లూరు మండలంలో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు మంగళవారం చెరువుకింద పల్లి, దుగ్గాయపల్లి, పాపాగ్ని కట్ట సమీపాన జెసిబితో గుంతలు తీపించి దారిలు మూపించిన పోలీసులు, ఈ సందర్భంగా ఎస్ఐ సంజీవ రాయుడు మాట్లాడుతూ అక్రమంగా తోలుతున్న ఇసుక రవాణాను అడ్డుకునేందుకు రోడ్డులో గుంతలు తీపియడం జరిగిందన్నారు, మండల పరిధిలో ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నేత్రదాన పక్షోత్సవాల వాల్ పోస్టరును ఆవిష్కరించిన డిఎమ్‌హెచ్‌ఓ నాగరాజు



కడప బిటిఐ సర్కిల్ మేజర్ న్యూస్ :కడప నగరంలో మంగళవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయములోని డి. ఎం. అండ్ హెచ్.వో. చాంబర్ నందు డాక్టర్ . నాగరాజు ఆధ్వర్యంలో జాతీయ అంధత్వ నివారణ మరియు దృష్టిలోప నివారణ కార్యక్రమంలో భాగముగా జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు అనే పోస్టర్లను స్నేహిత అమృత హస్తం సేవా సమితి వారి ద్వారా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ కార్యక్రమము 25-08-2024 నుండి 08-09-2024 వరకు నిర్వహించబడుతుంద న్నారు. దెబ్బలు లేదా గాయం కావడం వలన, పోషకాహార లోపం వలన, అం టువ్యాధి సంభవించటం వలన, రసాయనక చర్యల వల్ల జరుగు ప్రమాద ములు, వంశపారంపర్యము వలన, ఆపరేషన్ తర్వాత కాంప్లికేషన్స్ లేదా ఇన్ఫెక్షన్ వలన కలిగేటే కంటి కార్నియల్ దృష్టి హీనతకు ముఖ్య కారణములు. కాబట్టి చూపు కోల్పోయిన వారికి నేత్రదానంతో ఈ అందాల లోకాన్ని చూపి ద్దాం అని, తద్వారా మనిషి మరణం తర్వాత కూడా జీవించే నేత్రదానాన్ని ప్రోత్సహిద్దామన్నారు.స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఉపాధ్యక్షులు అనూష తెలియజేశారు.డాక్టర్ నాగరాజు డి.ఎం.అండ్ హెచ్.ఓ. మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ఎంతోమంది ఎన్నో విధాలుగా చూపు కోల్పోయి అంధత్వముతో బాధపడుతూ ఈ ప్రపంచాన్ని చూడలేక నేత్రదానం కోసం ఎదురు చూస్తూ ఉన్నారని, అలాంటివారికి వెలుగు ప్రసాదించాలంటే కేవలం నేత్రదానముతో మాత్రమే సాధ్యమని, మనిషి మరణానంతరం నేత్రాలు దానం చేసి అంధులకు చూపును ఇచ్చుటకు ప్రజల్లో ఉన్నటువంటి అపోహలు తొలగించి ప్రజలను చైతన్య పరచుటకు అవగాహన కార్యక్రమములు నిర్వహించ వలెనని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశిభూషణ్ రెడ్డి, డాక్టర్ వెంకట చంద్రారెడ్డి ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ రమేష్ ఆర్.బి.ఎస్.కే, శ్రీదేవి,, మనోరమ, వెంకట్ రెడ్డి ఏ.యం.ఓ., డెమో సిబ్బంది స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు పాల్గొన్నారు. చనిపోయిన వారి నేత్రాలను దానం చేయాలనుకునేవారు 9966509364,7093204537 ఫోన్ నెంబర్లను సంప్రదించాల్సిందిగా అయన కోరారు.

## ఎమ్మెల్యే మాధవి రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు

### టిడిపి నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్



కడప అర్బన్ మేజర్‌న్యూస్: నగర పరిధిలోని కొన్ని ఏరియాలలో చెత్త సేకరించే వాహనాలను తొలగించ డం పట్ల ఎమ్మెల్యే మాధవి రెడ్డి మేయర్ కె సురేష్ బాబు ను ప్రశ్నించారని అయితే అయన ఒక కార్పొరేటర్ ,వైసీపీ నాయకుడిలాగా వ్యవహరించడం విడ్డూరంగా ఉందని టిడిపి నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్ ఎద్దేవా చేశారు మంగళవారం ఆయన నగరం లోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు ప్రజల సౌక ర్యార్థం సేవ చేయాల్సిన మేయర్ తమ పార్టీ నాయకులాలు ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డిని విమర్శించడం సరికాదన్నారు. గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుము కున్నట్లు వైసిపి నాయకులు మాట్లాడడం విడ్డూర మన్నారు నగరం లో 20 ఏళ్ల చరిత్రను తిరగరాసిన మాధవి రెడ్డిని ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించి బ్రహ్మరథం పట్టారని, మహిళా అని చూడకుండా ఆమెను విమర్శించడం వైసిపి నాయకులకు తగదని హితవు పలికారు ఇకనైనా ప్రజలకుమేలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జల తోటి జయకు మార్ అన్నారు ఈ సమావేశంలో 27 వడివిజన్ ఇన్చార్జ్ జలతోటి అనితా స్వర్ణ సుధీర్ కుమార్ సుబ్బరాయుడు తదితరులు ఉన్నారు.

## ఈ క్రాప్ పంట నమోదును పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి



వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలం లోని స్థానిక నల్లచెరువు పల్లి గ్రామంలో ఈ-క్రాప్ పంట నమోదును మంగళవారం ఉదయం వేముల మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఏ.ఓ చెన్నారెడ్డి మాట్లాడుతూ వేముల మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 8148 ఎకరాలల్లో ఈ పంట నమోదు పూర్తయినట్లు తెలిపారు.2024 ఖరీఫ్ లో రైతులు సాగుచేసిన ప్రతి పంటను ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని,ఈ నెల ఆఖరి లోపల పంట నమోదు చేసుకోవాలి అని,సెప్టెంబర్ లో ఈ కేవైసీ చేస్తాం అని తెలిపారు.ఈ క్రాప్ ను ప్రభుత్వం సాంకేతికను వినియోగించి పక్కగా అమలు చేస్తామని తెలిపారు.ఈ పంట నమోదులో రైతులు మాత్రమే పెట్టుబడి రాయితీ పంటల బీమా వర్తించే అవకాశం ఉందని,రైతులు తమ పంటను ఈ క్రాప్ నమోదు చేసుకున్న తర్వాత రైతు సేవ కేంద్రంలో ప్రదర్శించే ఈ పంట జాబితాలో తమ పేరు పరిశీలించి ఈ కేవైసీ చేయించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మీది పెంట్ల ఆర్.ఎస్.కె అసిస్టెంట్ నాగసుధ, రైతులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంను తనిఖీ చేసిన జిల్లా సహిత విద్య కోఆర్డినేటర్ కేశవ రెడ్డి

జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు లో ఎంపీడీఓ కాంపౌండ్ లో ఉన్న భవిత కేంద్రం ను తనిఖీ చేసిన జిల్లా కోఆర్డినేటర్ కేశవ రెడ్డి భవిత కేంద్రం రికార్డులను పరిశీలించి, ప్రతేక అవసరాలు గల పిల్ల ల శిక్షణ వాళ్లకు అందే అలవెన్సు ల గురించి ఐఆర్‌టి చంద్రమోహన్ అడిగి తెలుసుకున్నారు పిల్లలు ను ప్రేమ తో ఆదరించి పిల్లలకు బాగా చదువు చెప్పాలి అని ఐఆర్‌పి చంద్రమోహన్, ఐఆర్‌పి అర్చనకు సూచించారు భవిత పరిసరాలను పరిశీ లించి బాగా పరి శుభ్రంగా ఉంచాలి అని కొన్ని సూచనలు చేసారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం



జమ్మలమడుగు మేజర్‌న్యూస్: చైల్డ్ హెల్ప్ లైన్ 1098, ఉమెన్ హెల్ప్ లైన్ 181 అనే అంశాలపై నిర్వహించిన వ్యాస పోటీలలో గెలుపొందిన విద్యా ర్థులకు బహుమతులు ప్రధానం చేశామని జమ్మలమడుగు ఐసిడిఎస్ సిడిపిఓ ఎస్.రాజేశ్వరి దేవి పేర్కొన్నారు. మంగళవారం జమ్మలమడుగు మండలం లోని గూడెంచెరువు గ్రామం నందు కస్తూరిబా పాఠశాల విద్యార్థులకు వ్యా సరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరి దేవి మాట్లాడుతూ 1098 గురించి వివరించి వివరించామన్నారు.ఎక్కడైనా బాల్య వివాహాలు లేదా ఏదైనా పిల్లలకు సంబంధించిన ఆపదలు సమ యాలలో హెల్ప్ లైన్‌లకు సమాచారం అందించాలన్నారు. ప్రతి విద్యార్థి సమాజంలో జరుగుతున్న అన్ని విషయాలపై అవగాహన కల్పించుకొని బాగా చదువుకోవాలని చెప్పారు. కస్తూరిబా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అన్ని రకాల ప్రోత్సాహాలు లభిస్తాయని వాటిని సద్వినియోగం చేసుకోవాల న్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులు ఎం. సోఫియా, టి.నారాయణ మ్మ, ఆర్. అనుషలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ జి. ఏంజిల్ ప్రణీత , ఐసిడిఎస్ సూపర్వైజర్ ఓ. సునీత, సచివాలయ సిబ్బంది వి.వరలక్ష్మి, పాఠశాల సిబ్బంది, అంగన్వాడి వర్కర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడే వ్యక్తి ఎంపీ అవినాష్ రెడ్డి

### ప్రజలే నా కుటుంబం అనే వ్యక్తి ఎంపీ ఘనంగా ఎంపీ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు



పులివెందుల మేజర్‌న్యూస్ : జిల్లా ఎంపీ ప్రజల కోసం అనునిత్యం పోరాడే వ్యక్తి, ప్రజలే నా కుటుంబం అని భావించే వ్యక్తి వైఎస్ అవినాష్ రెడ్డి అని, వారి జన్మదిన పురస్కరించుకుని వైసిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల పట్టణ పరిధిలోని బి ఎస్. ఎన్.ఎల్. ఆఫీస్ ఎదురుగా మంగళవారం వై. ఎస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలను దూదేకుల రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఓ రసూల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మున్సిపల్ ఇంచార్జి వై. ఎస్. మనోహర్ రెడ్డి, దూదేకుల రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఓరసూల్, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ చేసి ఎంపీ అవినాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకునే విధంగా భగవంతుడు ఆశీర్వదించి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఈ సందర్భంగా వారు కోరుకు న్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నారాయణ స్వామి, జె. సి ఎస్. ఇంచార్జి చంద్రమౌళి, మైనారిటీ నాయకులు నూరుల్లా, మధు, భాస్కర్, నాగరాజు, సంపత్, కనక, రాయుడు, యూత్ లీడర్ నాని, సోఫాల వీరా, వీరా రెడ్డి, ఫకృద్దీన్, కో ఆప్షన్ చంద్రమౌళి, పళని, గంగిరెడ్డి, గండి ఆంజనేయులు, రాజేష్ %ద%టీం బ్యాటరీ ప్రసాద్, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## డికెటి పట్టాల పంపిణీపై సమగ్ర విచారణ చేపట్టాలి

### తెలుగుదేశం పార్టీ నేతలు తహసీల్దార్ వై.హరినాధ్ రెడ్డికి వినతిపత్రం



వేంపల్లె మేజర్‌న్యూస్: గత వైకాపా ప్రభుత్వంలో డికెటి పట్టాల పంపిణీపై సమగ్ర విచారణ చేపట్టాలని వేంపల్లె మండల తెలుగుదేశం పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యా లయంలో తహసీల్దార్ వై.హరినాధ్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ముందు వేంపల్లె మండలానికి సం బంధించి గత వైకాపా ప్రభుత్వం డికెటి పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహిం చినట్లు తెలిపారు. అందులో దాదాపు 700 ఎకరాల డికెటి భూమిని సాగు చేసుకుంటున్న వారికి కాకుండా కేవలం వైకాపాకు చెందిన కార్యకర్తలకు మాత్రమే ఆ భూమి పట్టాలు పంపిణీ చేశారన్నారు. ఎలాంటి అర్హత లేని వారికి డికెటి పట్టాలు పంపిణీ చేయడం ద్వారా నిజమైన అర్హులకు మొండి చేయి చూపారన్నారు. వాటిపై సమగ్ర విచారణ జరిపించి, అర్హత కలిగిన పేద వారికి డికెటి పట్టాల పంపిణీ చేయాలని తహసీల్దార్‌కు విన్నవించినట్లు తెలి పారు. తహసీల్దార్ ను కలిసిన వారిలో టిడిపి నేతలు మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, జగన్నాధరెడ్డి, పూల అల్లాబకష్, ఇలియాస్, షరీఫ్, కరి ముల్లా, భాస్కర్, యాసిన్, గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐ.టిడిపి పనితీరు ప్రశంసనీయం

## తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట, మేజర్ న్యూస్ తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి అధికారం చేజిక్కించు కోవడంలో ఐటీడీపీ విభాగం పనితీరు ప్రశంస నీయమని తెలుగు దేశం పార్టీ పార్ల మెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియ జేశారు. మంగళవారం ఐ.టిడిపి విభాగం లో సమర్ధవంతంగా పనిచేసిన వారి కి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసా పత్రాలను ప్రకటించగా వాటిని స్వయంగా చమర్తి జగన్ మోహన్ రాజు అందించారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్ రాజు మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీలో ఏ విభాగంలోనైనా సమర్ధవంతంగా పని చేసిన వారికి తగిన గుర్తింపు, గౌరవం ఉంటుందన్నారు. టిడిపిని అధికారంలోకి తీసుకు రావడానికి ఐటీడీపీ విభాగం క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. అంతకు ముందు చమర్తి జగన్ మోహన్ రాజుకి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువా తో ఐటీడీపీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ప్రశంస పత్రా లు అందుకున్న సూర్య ప్రకాష్,గడికోట చంగల్‌రాయుడు, సందీప్ చౌదరి, దినేష్ చౌదరి,కటారి శివ భారత్ మాట్లాడుతూ నిరంతరం తెలుగుదేశం పార్టీ ని అధికారంలోకి తీసుకు రావడానికి మన టిడిపి ఆప్ ద్వారా తెలుగు దేశం పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లామన్నారు, తమ శ్రమకు లభించిన ప్రతి ఫలమే ఈ ప్రశంసా పత్రం అన్నారు. భవిష్యత్తులో మరింత కష్టపడి పని చేసే తెలుగుదేశం పార్టీని తిరుగులేని శక్తిగా తయారు చేస్తామని తెలిపారు.

# జనసేనలో గ్రూపు తగాదాలు, బాహబాహీకి దిగిన వైనం



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలో స్థానిక టోల్గేట్ సమీపంలోని ఇంద్ర బస్ షెల్టర్ వద్ద రెండు జనసేన వర్గాలు తీవ్రస్థాయిలో బాహ బహికి దిగి చొక్కలు చినిగిపోయే వరకు పిచ్చి కొట్టుడు కొట్టుకున్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు పట్టణంలోని అమర్, ముత్యాల కిషోర్‌తో పాటు మైసూరు వారిపల్లికి చెందిన పిసిఎన్ బ్రదర్స్ నిర్మాణాన్ని తాము అంటే తాము నిర్మి స్తామని మాట మాట పెరిగి ఎట్టకేలకు చొక్కాలు తిరిగిపోయే వరకు పిచ్చి కొట్టుడు కొట్టుకున్నారని స్థానికులు తెలిపారు. ఈ సమాచారం రైల్వేకోడూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్కు చేరడంతో ఇరువర్గాలు ఒకరుపై ఒకరు ఫిర్యాదు చేసుకొని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అయితే ఈ సమాచారం కొద్దిసేపు పోలీస్ స్టేషన్లో చిలికి చిలికి గాలివాన అవడంతో పోలీసులు దానిని సద్దుబాటు చేయడంలో వారు నిమగ్నమయ్యారు. ఎప్పటి నుంచో రైల్వేకోడూ రు పట్టణంలో జనసేన నందు పూర్తిగా వర్గ విభేదాలు ఉన్నాయి, మంగళవా రం బస్టాండ్ నిర్మాణం విషయంలో ఎట్టకేలకు చొక్కాలు చిరిగే దాకా కొట్టు కోవడం విశేషం స్థానిక జనసేన నాయకులు రెండు వర్గాలుగా చీలిపోయి ఎవరికి వారుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు పర్వం నడుస్తుంది.

# డ్రైనేజ్ కాలవకు మరమ్మత్తులు





సుండుపల్లి మేజర్ న్యూస్ సుండుపల్లి మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ దగ్గర గత కొంతకాలంగా సమస్య వలయంగా ఉన్న డ్రైనేజీ సమస్యను సుండుపల్లి జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం సొంత నిధులతో మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఏర్పడిన డ్రైనేజీ సమస్యను అప్పుడున్న నాయకులు పట్టించుకోకపోవడంతో అధికారుల నిర్లక్ష్యం వ్యవహరిస్తూ వస్తున్న సమస్యను మండల జనసేన నాయకులు చొరవ తీసుకొని తాత్కాలిక మరమ్మతులు చేయించామని, కొద్ది రోజుల్లో శాశ్వత పరిష్కారానికి కావాల్సిన వాటిని సమ కూర్చి శాశ్వత పరిష్కారం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఒంటేరు రాజ గోపాల్,జిగిలి ఓబులేసు,మచ్చ లక్ష్మీనారాయణ, వెంకటరమణ, సుగు ణమ్మ, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన సాగులో సాంకేతిక జోడింపు అవసరం



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ ఉద్యాన సాగులో సాంకేతిక జోడింపు అవసర మని డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవర్సిటీ ఇంచార్జి వీసీ డాక్టర్ కే.గోపాల్ పేర్కొ న్నారు. డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన వర్సిటీ ఆధ్వర్యంలో 'సాంకేతిక అంశా ల ద్వారా సుస్థిర ఉద్యాన సాగు' అనే అంశంపై నాలుగు రోజుల శిక్షణ కార్య క్రమం మంగళవారం ప్రారంభమైంది. ఆన్‌లైన్ ద్వారా మిశ్రమ అభ్యా సస జిప్రక్రియ లో బాగంగా నిర్వహిస్తున్న ఈ శిక్షణ తరగతులలో భాగంగా అనం తరాజు పేట ఉద్యాన కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ పీటీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శిక్షణ విద్యార్థులకు తరగతులు నిర్వ హించారు. కార్యక్రమంలో ఆన్‌లైన్ ద్వారా ప్రసంగించిన వీసీ డాక్టర్ కే.గోపాల్ ఉద్యాన విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందిం చుకోవాలని పిలుపు నిచ్చారు. మిశ్రమ అభ్యాసన ప్రక్రియ (బ్లెండెడ్ లర్నింగ్) ద్వారా నిర్వహిస్తున్న ఈ శిక్షణ తరగతులు విద్యార్థులకు ఎంతో ఉపయోగ కరమ న్నారు. వర్సిటీ పీజీ డీన్ డాక్టర్ ఎస్. సూర్యకుమారి తన ప్రసంగంలో నూతన సాంకేతిక పద్ధతుల ఆవశ్యకత వివరించారు. మిశ్రమ అభ్యాసన ప్రక్రియ ద్వా రా విద్యార్థులకు విజ్ఞానం లభిస్తుందన్నారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పీటీ శ్రీనివాస్ తన ప్రసంగంలో ఉద్యానసాగులో వస్తున్న మార్పుల పట్ల విద్యార్థులు అవగా హన పెంచుకోవాలని సూచించారు. కూరగాయల విభాగం అధ్యక్షురాలు డాక్టర్ సయ్యద్ సదరున్నీషా రక్షిత పద్ధతుల్లో కూరగాయల సాగులో మెలకువలను వివరించారు. కార్యక్రమంలో ఐసీఏఆర్-భారత వ్యవ సాయ గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సుదీప్ మర్వా, రిజి స్ట్రార్ డాక్టర్ బి.శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ ప్రదీప్‌కుమార్, క్రాంతిరేఖ, డాక్టర్ శశికళ ప్రసంగించారు. కార్యక్రమంలో డాక్టర్ యువరాజ్, డాక్టర్ సీహెచ్ రూత్, డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, డాక్టర్ జీ.శారద, డాక్టర్ కే.లలిత, డాక్టర్ జయప్రద, డాక్టర్ సురేంద్రనాథరెడ్డి, డాక్టర్ హరి మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

# జావా ప్రోగ్రామింగ్‌పై వర్క్ షాపు



రాయచోటి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయ చోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళా శాలలో మంగళవారం ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థుల కోసం జావా ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ కెరియర్ డెవల ప్మెంట్‌లో జావా ప్రాముఖ్యత అనే అంశంపై రెండు రోజుల వర్క్ షాపును ప్రారంభిం చారు. కార్యక్రమానికి ముఖ్య రిసోర్స్ పర్సన్‌గా డాక్టర్ సి. వి.కృష్ణ వేణి హాజరయ్యారు. హాజరైన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో జావా ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ అంశంపై పట్టు సాధిం చిన వారికి సుస్థిరమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని వివరించారు. జావా ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ మెమొరీ మేనే జ్మెంట్, హై సెక్యూరిటీ, మల్టీ త్రెడ్డింగ్ ఒంటి ప్రత్యేకతల వలన వెబ్ అప్లికేషన్స్, ఎంటర్ప్రైజెస్ అప్లికేషన్స్ ఎంబెడెడ్ అప్లికేషన్స్ వంటి రంగాలలో ఈ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ పాత్ర కీలకం అని తెలియజేశారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ కోర్సు చదువుతున్న సమ యం ఉద్యోగావ కాశాలను అందు కోవడానికి ఇలాంటి వర్క్షాపులు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. డేటా అనాలసిస్, టాస్క్ ఆటోమేషన్, డేటా విజువలైజేషన్, పైచార్ట్స్ వంటి డిజిటల్ రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. కళాశాలలోని విద్యార్థులకు 100 శాతం ఉద్యోగ అవకాశాలకు మౌలిక వసతులను కల్పిస్తు న్నామని అర్థమెటిక్, రీజనింగ్, కమ్యూనికేషన్ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. హాజరైన విద్యార్థులు జావా ప్రోగ్రామింగ్ పైఉన్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజ నీరింగ్ విభాగాధిపతి సుభహాన్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం సహాయ కార్యదర్శిగా అనిల్ కుమార్



రాయచోటి, మేజర్ న్యూస్ : ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా అనిల్ కుమార్ నియమించినట్లు ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి అనిల్‌కుమార్ విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ ఫార్మ సిస్ట్ సంక్షేమ సంఘము రాష్ట్ర అధ్యక్షులు సురేష్ బాబుకి ధన్యవాదములు తెలిపారు. ఫార్మసీ యాక్ట్ 1948 సెక్షన్ 42 ప్రకారం ప్రతి మెడికల్ స్టోర్ లో ఫార్మసిస్ట్ తప్పని సరి అది అమలు కావడం లేదన్నారు. ఆన్ క్వాలిఫైడ్ వారు డాక్టర్ ప్రెస్క్రిప్షన్ లేకుండ షెడ్యూల్డ్ డగ్స్ విచ్చలవిడిగా ఇవ్వడాన్ని కండిస్తున్నా మన్నారు. పీసీఐ ఎలక్షన్స్ జరక్క పొగా 13వేల పైచిలుగు పెండింగులోవున్న రెన్యూవల్స్ త్వరగా రెన్యూ వల్ చేయాలన్నారు. ఫార్మసీ యాక్ట్ 1948 సెక్షన్ 19 ప్రకారం ప్రతి 5సంవత్సరాల కొకసారి జరగాల్సిన ఎలక్షన్స్ జరిపిం చాలని డిమాండ్ చేశారు. మణ్యుఫ్కచరింగ్ డ్రగ్ స్టోర్లో 80శాతం ఫార్మసిస్ట్ ఉం డేలా పోరాడుతానని ఆయన హామీ ఇచ్చారు. స్వతహాగ మెడికల్ స్టోర్ పెట్టు కొనే ఫార్మసిస్ట్‌లకు, సబ్సిడీతో కూడిన రుణాలకోసం ప్రభుత్వానికి విన్నవిస్తా నని తెలిపారు. ఫార్మడ్ దగ్గర వారిని క్లినికల్ ఫార్మసిస్టుగా గుర్తించిన ప్రభు త్వం పీహెచ్, సిహెచ్‌సిలలో ఉద్యోగాల కోసం పోరాడతానని తెలియజేశారు.

# సొంత నిధులతో నీటి సమస్యను పరిష్కరించిన డాక్టర్ శ్రీనివాసులు గౌడ్




రామాపురం మేజర్ న్యూస్ : రామాపురంలో నీటి సమస్య వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుండగా డాక్టర్ శ్రీనివాసరావు గౌడ్ తన సొంత నిధులతో బోరు వేయడానికి ముందుకు వచ్చారు. మంగళవారం టిడిపి నాయకులు అంజనా రెడ్డి అయోధ్య పురం పట్టాభి రెడ్డి డేరంగుల శ్రీనివాసులు చిలేకంపల్లి శివారెడ్డి శివ శంకర్ రెడ్డి లు బోర్ బండికి పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చప్పిడి రామ్మోహన్ చప్పిడి వెంకటేష్ చప్పిడి కృష్ణమూర్తి గంగిరెడ్డి వెంకటేశు రామాపురం తెలుగుదేశం కార్యకర్తలు హాజరయ్యారు.

# దళితుల స్మశాన వాటిక కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి: సిపిఐ

రామాపురం మేజర్ న్యూస్ : మండలంలోని బండపల్లి గ్రామ పరిధిలోని స్మశాన వాటికను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూ నిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ గత 100 సంవత్సరాల క్రితమే చనిపోయిన దళితులను సర్వేనెంబర్ 307/1లో 0- 90 సెంట్లు భూమిలో పూడ్చుకునేవారు ఈ మధ్యకాలంలో పులివెందుల ప్రాంతానికి చెం దిన కొంతమంది వ్యక్తులు దళితుల స్మశాన వాటికితో సహా మొత్తం భూమిని కొనుగోలు చేశామని బెదిరిస్తున్నారు. ఈ దళితుల స్మశాన వాటికను కబ్జా చేసి రెవెన్యూ రికార్డర్‌లో మార్చుకునేందుకు సహకరించిన అధికారులపై పూర్తి స్థాయి లో విచారణ జరిపి విధుల నుంచి పూర్తిగా తొలగించాలని అలాగే దళి తుల స్మశాన వాటిక ఉన్న స్థలాన్ని వారికే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి సురేంద్ర. దళితులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎం.పి వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు



కడప సిటి, మేజర్‌న్యూస్: నగరం లోని స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా వైఎస్ఆర్సీపి జిల్లా అధ్యక్షులు, కమలాపురం మాజీ శాసనసభ్యులు పి.రవీంద్రనాథ్ రెడ్డి కమలాపురంనియోజకవర్గం ఇంచార్జ్ నరేన్ రామాంజులరెడ్డిలు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి మాజీ సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పులి సునీల్ కుమార్ వైయస్సార్ పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి బేడ బుడగ జంగం జిల్లా నాయకులు పస్తం అంజి, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా నాయకులు సిహెచ్ సునీల్ కుమార్, సంస్కృతి విభాగం నగర అధ్యక్షులు వై.ఎస్. సాయిబాబా, షఫీ ఉల్లా, సుబ్బరాయుడు ఎస్సీ సెల్ కంచుపాటి బాబు, రహీం త్యాగరాజు మల్లికార్జున కిరణ్ కరీముల్లా, వీరారెడ్డి, ఇలియాజ్ మహిళా నాయకురాళ్ళు టిబి వెంకటసుబ్బమ్మ, మరియులు రత్నకుమారి, మల్లీశ్వరి, సునీత రెడ్డి తదితర వైసిపి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేను విమర్శించడం బంగారు రెడ్డికి తగదు

(మొదటి పేజీ తరువాయి)

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్రెడ్డి, తాము ఒక్క ఇసుక రేణువు కూడా ఇసుక తోలలేదని, తమ వారు కూడా ఎవరు అక్రమ ఇసుక తొలలేదని బహిరంగంగా చెప్పితే బంగారు రెడ్డి ప్రెస్ మీట్ లో తాము తమ ప్రభుత్వంలో ట్రాక్టర్లతో దొంగ దొంగగా ఇసుక ను తోలినాము అని బహిరంగంగానే ఒప్పుకున్నారని గుర్తు చేశారు. మరి ప్రొద్దుటూరులో అక్రమంగా ఎవరు ఇసుకను తోలినారు అనేది ప్రొద్దుటూరు ప్రజలు గమనించాలన్నారు. వైసిపి వారు ప్రొద్దుటూరులో అభివృద్ధి విషయంలో ఏ ఒక్క రోజు కూడా ఆలోచన చేసిన పాపానపోలేదన్నారు. పట్టణంలో దోమలు అధికమై ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వాటి మీద దృష్టి సారించకుండా ఎమ్మెల్యే వరదరాల రెడ్డి మీద ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని, ఇలాంటి తప్పుడు ఆరోపణ చేయడం వలన వైసీపీ కౌన్సిలర్లు వైసీపీ పార్టీలో ఇమడలేక టిడిపి పార్టీలోకి రావడం జరుగుతున్నదని, ఇది ఓర్చుకోలేక ఎమ్మెల్యే మీద తప్పుడు ఆరోపణ చేస్తున్నారని వివరించారు. అతి తొందరలోనే ప్రొద్దుటూరులో వైసీపీ పార్టీ ఖాళీ అవబోతున్నదని గ్రహించి వరదరాల రెడ్డి మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఇలాంటి తప్పుడు ఆరోపణ చేయడం వైసీపీ పార్టీ వారికి మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి వాణిజ్యవిభాగం జిల్లా ఉపాధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, బాలయ్య టిడిపి జిల్లా కార్యదర్శి, శ్రీరామ బాలరాజు కల్లూరు బీసీ సెల్ జిల్లా కార్యదర్శి మహేష్ కుమార్, ఎస్సీ నాయకుడు చెన్రాయుడు, ఎస్సీ నాయకుడు సన, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు ముఖ్యం

### ప్రిన్సిపాల్ డాక్టర్ యోగాంజనేయులు



వేంపల్లె మేజర్‌న్యూస్: శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ముఖ్యమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యోగాంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాలు సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్రీడా పోటీలను ప్రిన్సిపాల్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహిస్తారన్నారు. క్రీడలతో క్రమశిక్షణ, మంచి ఆరోగ్యం ఏర్పడుతుందన్నారు. వ్యాయామ విభాగం అధికారి డాక్టర్ బాలకొండ గంగాధర్, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్రలు జాతీయ జెండాను ప్రిన్సిపాల్ చేతికి అందించి క్రీడా పోటీలు ప్రారంభించారు. వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, మల్లేశ్వరమ్మ, ఓబుల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్, షఫీ, జనార్దన్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి 40 వ జన్మదిన వేడుకలు



వేముల, మేజర్‌న్యూస్: కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి 40 వ జన్మదిన వేడుకలు మంగళవారం ఉదయం వేముల మండలం లోని స్థానిక వేముల లో వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి 40వ పుట్టిన రోజు సందర్భంగా వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ నాగేళ్ళ సాంబ శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మండల కన్వీనర్ నాగెళ్ల సాంబ శివ రెడ్డి,వేముల జడ్పీటిసి కోకటం వెంకట బయపు రెడ్డి,పిసిబి మాజీ సభ్యులు మరక శివకృష్ణారెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,యువ నాయకులు నాగెళ్ల హర్ష వర్ధన్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,ప్రవీణ్ కుమార్ రెడ్డి లు నాయకులు కార్యకర్తల ప్రజా ప్రతినిధుల మధ్య కేకు కట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అజాత శత్రువు అని,పిలిస్తే పలికే నాయకుడు అని,ప్రతి నిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడు అని అన్నారు. ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల యొక్క సమస్యలు తీర్చేటువంటి వ్యక్తి ఎంపీ అని వారు అన్నారు.బడుగు బలహీనవర్గాలకు ఆశ జ్యోతి అని, కార్యకర్తలకు నాయకులకు అండ అవినాష్ అని అన్నారు.రాబోయే కాలం లో అవినాష్ రెడ్డినీ కేంద్ర మంత్రిగా చూడాలి అని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు పేరం గంగిరెడ్డి,వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి,సర్పంచ్ చెన్నారెడ్డి,రామాంజనేయ రెడ్డి, రామ సుబ్బారెడ్డి,మధు సుధన్ రెడ్డి,శివ శంకర్ రెడ్డి, గోపాల్, రాఘవ రెడ్డి,బిస్ సుబ్బారెడ్డినాగప్ప, సర్పంచులు, ఎంపీటీసీలు మండల నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

### పులివెందుల చీని వ్యాపారస్తుల సిండికేట్‌ను అరికట్టండి

(మొదటి పేజీ తరువాయి)

దీని ద్వారా రైతులు చాలా నష్టపోతున్నారని తక్షణమే మార్కెట్ కమిటీ అధికారులు, జిల్లా కలెక్టర్, జోక్యం చేసుకొని రైతులకు న్యాయం చేయాలని అలా లేని పక్షంలో రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గంగా సురేష్, జిల్లా సమితి సభ్యులు శివ శంకర్, అకిరా తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం వేణుగోపాల స్వామి కళ్యాణం

### ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



రాజుపాళెం, మేజర్ న్యూస్: కృష్ణాష్టమి పండుగను పురస్కరించుకుని మంగళవారం అర్కటవేముల గ్రామంలో కొలువైన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణు గోపాలస్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవార్లు స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక ఆసనం పై కూర్చుండబెట్టి మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ అర్చకులు కళ్యాణాన్ని జరిపారు. కళ్యాణోత్సవంలో పెద్ద ఎత్తున మహిళలు,ప్రజలు పాల్గొన్నారు. సాయంత్రం ఉంజల సేవ, ప్రాకారోత్సవం నిర్వహించారు. కళ్యాణోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చరిత్ర ఆధారంగా జనమే జయ మహారాజు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. ఎంతో విశిష్టత కలిగిన ఈ ఆలయంలో నిత్య పూజా కార్యక్రమాలుఘనంగా చేస్తారు. ప్రతి ఏటా కృష్ణాష్టమి సందర్భంగా ఈ గ్రామంలో ప్రత్యేక పూజలు కళ్యాణోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. టంగుటూరు గ్రామంలో వెలిసి ఉన్న పురాతన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన గోపాల స్వామి ఆలయంలో కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు గోపాయపల్లె గ్రామంలో వెలసిన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో వెల్లాల రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ కార్యదర్శి లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన సంకీర్తనలు ఆలపించారు.

## ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు

### ఎస్సై మధుసూదన్ రెడ్డి



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:పెండ్లిమర్రి మండలం నందిమండలం పాపాగ్ని నది నుండి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మంగళవారం పాత్రికేయులు తో మాట్లాడుతూ నందిమండలం పాపాగ్ని నది నుండి సోమవారం రాత్రి కొంతమంది వ్యక్తులు జెసిబి ని ఉపయోగించుకుని ట్రాక్టర్ల టిప్పర్లు ద్వారా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి వాటిని పట్టుకోవడం జరిగిందని వీటిలో నాలుగు టిప్పర్లు రెండు ట్రాక్టర్లు ఒక జెసిబిని సీజ్ చేశామని తెలిపారు ప్రతి ఒక్కరూ ప్రభుత్వం నిర్ణయించిన రీచ్ ల వద్ద ఇసుక తెచ్చుకోవచ్చని ఎక్కడపడితే అక్కడ ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు రీచ్ నుంచి వచ్చే వాహనాలకు రషీద్ తప్పనిసరిగా ఉండాలన్నారు.

## జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

### మానవత్వంతో మాత్రమే చేయగలిగేది నేత్రదానం
### జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



పులివెందుల మేజర్ న్యూస్ : జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితిల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మంగళవారం ఆయన ఛాంబర్ నందు నేత్రదాన పక్షోత్సవాల పోస్టర్ లను ఆవిష్కరించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి మరణించిన తరువాత కూడా ఈ లోకాన్ని చూసే బృహత్కార్యం మానవత్వం తో చేయగలిగేది నేత్రదానం మాత్రమే అని, నేత్రదానం పై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఏ ఒక్క నేత్రం మట్టి పాలు కాకుండా చూడవలసిన బాధ్యత ప్రతిఒక్కరికి ఉందన్నారు. ఈ కార్యక్రమం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు, టెక్నీషియన్ హరీష్, సభ్యులు శివ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు



ముద్దనూరు మేజర్ న్యూస్ : ముద్దనూరు మండలంలోని కోడిగాండ్ల పల్లె సమీపంలో ఉన్న యేసు కరుణాలయంలో, కడప పార్లమెంటు సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. ముద్దనూరు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి, అనాథలకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే ప్రత్యేక ప్రార్థనలను చేయడం జరిగింది. అనేకమంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎంపీ చిత్రపటానికి పాలాభిషేకం

## ప్రజా శ్రేయస్సు కోసమే అనునిత్యం పాటుపడే వ్యక్తి వైయస్ అవినాష్ రెడ్డి

## మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి



సింహాద్రిపురం మేజర్‌న్యూస్ : కడప పార్లమెంట్ సభ్యులు శ్రీ వై. యస్. అవినాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా సింహాద్రిపురం మండల కేంద్రంలో శ్రీ వై. యస్. అవినాష్ రెడ్డి వారి అభిమానుల మధ్య వై. యస్. అవినాష్ రెడ్డి వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి పిల్లలకి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి ధ్యేయంగా అనునిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడే వ్యక్తులు ఎవరు అంటే వైఎస్ కుటుంబంలో ఉండే జగన్మోహన్ రెడ్డి మరియు వైయస్ అవినాష్ రెడ్డిలు మాత్రమే అని ధీమా వ్యక్తం చేస్తూ ఎంపీ అవినాష్ రెడ్డి జన్మదిన పురస్కరించుకుని భారీ కేక్ కట్ చేసి ఎంపీ అవినాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్నపూస రామమోహన్ రెడ్డి, మధు, భాస్కర్ రెడ్డి, మణి, విజయ్ కుమార్ రెడ్డి, మరియు మైనారిటీ నాయకులు ఎం.ఏ. బషీర్, షబ్బీర్, గౌస్, ఇంతియాజ్, మస్తాన్, గౌస్ పీర్, ఎస్సీ నాయకులు సర్పంచ్ పి. రామమోహన్, గంగాధర, భాస్కర్, శ్రీను పాల్గొనడం జరిగింది.

# హెలికాప్టర్ కూలడంపై పలు సందేహాలు

## టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి



వేముల మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భద్రత కోసం ముంబై నుంచి అధికారులు తీసుకువస్తున్న హెలికాప్టర్ కూల డంపై పలు సందేహాలు ఉన్నాయని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసా రధి రెడ్డి అన్నారు. మంగళవారం వేములలోని ఆయన నివాసంలో మాట్లాడుతూ ఒక ముఖ్యమంత్రి వినియోగించే హెలికాప్టర్ పూర్తి భద్రతా ప్రమాణాలతో ఉండాలి కానీ 2008 మోడల్ చెందిన హెలికాప్టర్ను అధికారులు అద్దెకు తీసు కురావడంపై పలు సందేహాలను పార్థసారథి రెడ్డి లేవనెత్తారు. దేశంలో సుదీ ర్ఘకాలం పాటు ముఖ్యమంత్రిగా అదే విధంగా ప్రతిపక్ష నేతగా చేసిన చంద్రబా బునాయుడు నేడు దేశంలోనే కీలకంగా వ్యవహరిస్తున్న ఒక ముఖ్యమంత్రికి ఎలాంటి భద్రత ఇవ్వాలో కూడా అధికారులకు తెలియకపోవడమా లేక అధి కారుల సమన్వయ లోపమా అనేది పూర్తయిన విచారణ చేపట్టి అట్టి అధికా రులపై చర్య తీసుకొని చంద్రబాబునాయుడు భద్రతకు తగు చర్యలు తీసుకో వాలని పార్థసారధిరెడ్డి కోరారు. హెలికాప్టర్ తక్కువ ఎత్తులో నుంచి కూలి నప్పుడు పూర్తి స్థాయిలో ధ్వంసం కావడంపై కూడా విచారణ చేసి అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# విశ్వవిద్యాలయ వార్షిక ఆవిర్భావ వారోత్సవ వేడుకలు



పులివెందులరూరల్, మేజర్‌న్యూస్ పులివెందుల జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో జేఎన్టీయూ అనంతపురం విశ్వవిద్యాలయ వార్షిక ఆవిర్భావ వారోత్సవ వేడుకలు జేఎన్టీయూ అనంతపురం విశ్వవిద్యాలయం 2008 ఆగస్టు 18న ఏర్పడింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వారోత్సవ వేడుకలను ఆగస్టు 21 నుండి 28 వరకు జరుపుతున్నారు. వారోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించుతున్నారు. జేఎన్టీయూ పులివెందుల లో ర్యాలీని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అరుణ క్రాంతి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జివి సుబ్బారెడ్డి, జాతీయ సేవా పథకం కార్యక్రమ ప్రొఫెసర్ శేష మహేశ్వరమ్మ ప్రారంభించారు. విద్యార్థులకు యూనివర్సిటీ గురించిన అవగాహనను మెరుగుపరిచారు. వివిధ విభాగాధిపతులు వారి పాఠ్యాంశాల ప్రస్తుత ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని సమగ్ర,సంపూర్ణ జ్ఞానం కొరకు నిపుణులచే ఉపన్యాసాలను నిర్వహించారు. సాంకేతిక విద్యార్థులు సరైన అవగాహనతో సంస్కారవంతమైన విద్యతో దేశ సమగ్రతను, భవిష్య ప్రణాళికలను క్రమ పద్ధతిలో నిర్వహించాలని పేర్కొన్నారు. యువ ఇంజనీర్లు దేశ అభివృద్ధిని ప్రగతి పథంలో నడిపించాలని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎస్, యుపిఎస్ వద్దు. ఓపిఎస్ కావాలి

## ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి




పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని ఏపీటీఎఫ్ 257 రీజియన్ కార్యాలయం నందు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రమణారెడ్డి మాట్లాడుతూ సిపిఎస్, యుపిఎస్ వద్దు ఓ పి ఎస్ కావాలి అని ప్రభుత్వాన్ని కోరడమైనది. యుపిఎస్ లో ఒక ఉద్యోగి 30 సంవత్సరాల సర్వీస్ అర్హత పొందాలంటే చాలా కష్టమన్నారు. కావున ఉద్యోగస్తులకు 50 శాతం పెన్షన్ కూడా పొందేహక్కు రాదన్నారు.రాష్ట్ర కౌన్సిలర్ భాస్కరరెడ్డి మాట్లాడుతూ స్కూల్ లలో ఏపీపీ ల భారాన్ని తగ్గించాలని అలాగే హైస్కూల్ లలో సబ్జక్ట్ ప్రమోషన్ లు ఇచ్చి, జీవో నెంబర్ 117 రద్దు చేస్తే ప్రాథమిక విద్య బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులరెడ్డి, సుబ్బయ్య, రామభూపాలరెడ్డి, కృష్ణారెడ్డి, అన్వేభాషా, తిరుమలరెడ్డి, సుబ్బారెడ్డి, జయరామిరెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫిట్ ఇండియా ఉద్యమం ద్వారా ఆరోగ్య సంరక్షణ

## డిఎమ్ హెచ్ ఓ నాగరాజు



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫిట్ ఇండియా ఉద్యమం ద్వారా ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చని డిఎమ్ హెచ్ ఓ డాక్టర్ నాగరాజు పేర్కొన్నారు. స్థానిక వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయము నందు డాక్టర్ నాగరాజు ఫిట్ ఇండియా ఉద్యమం సందర్భంగా శరీరము ఫిట్‌గా ఉండాలంటే ప్రతిరోజు అరగంట నుండి ఒక గంట వరకు వ్యాయామము నడక లేదా సైక్లింగ్ లాంటివి చేయాలని ఆ విధంగా చేయడం వలన రక్తపోటు, మధుదేహము గుండె సంబంధిత వ్యాధులు రాకుండా మనలను మనము కాపాడుకొనుటకు సహకరిస్తుందని చెప్పారు. ఆ విధముగా వ్యాయామం చేస్తామని ఆఫీసు సిబ్బంది అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశిభూషణ్ రెడ్డి, డాక్టర్ వెంకట చంద్రారెడ్డి, డాక్టర్ రమేష్ ఆర్.బి.ఎస్.కే, శ్రీదేవి మనోరమ డి.ఎం.ఓ, వెంకట్ రెడ్డి ఏ.యం.ఓ, డెమో సిబ్బంది ఆఫీసు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోండి డాక్టర్ శ్రీకాంత్

## 12 సచివాలయాలలో ఫిట్ ఇండియా కార్యక్రమం



ముద్దనూరు మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ వ్యాయామం చేసి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని దీంతో రోగాలు దరి చేరవని ముద్దనూరు ప్రభుత్వ వైద్యుడు శ్రీకాంత్ తెలిపారు. ముద్దనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అలాగే ముద్దనూరు మండల పరిధిలోని 12 సచివాలయాల పరిధిలో మంగళవారం ఫిట్ ఇండియా కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ వేకువ జామున లేచి, నిరంతరం వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. దీని ద్వారా గుండె జబ్బులు, మానసిక ఒత్తిడి నుండి మన ఆరోగ్యాలను కాపాడుకోవచ్చు అన్నారు. వ్యాయామం వలన మానసిక ఉల్లాసం కలుగుతుందని అలాగే రక్త ప్రసరణ వేగంగా జరిగి ఆరోగ్యంగా ఉండగలరన్నారు. 12 సచివాలయాల పరిధిలో ప్రతిజ్ఞ కార్యక్రమాలను కూడా చేయడం జరుగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాసరెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ జాసన్, స్టాఫ్ నర్స్ స్టెఫీ, సానిటరీ అటెండర్ శ్రీవాణి, ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నట్లు తెలిపారు.

# ఘనంగా ఎంపీ అవినాష్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

## కేక్ కట్ చేసి సంబరాలు చేసిన వైకాపా నేతలు



వేంపల్లె, మేజర్‌న్యూస్: కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను వైకాపా నేతలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక వైకాపా కార్యాలయంలో పార్టీ నేత రామశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి లు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే జిల్లా అభివృద్ధి, నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. ప్రజా క్షేమమే తన క్షేమంగా భావించే ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని కోరారు. స్థానిక వృద్ధాశ్రమంలో ఎంపిటిసి ఖాన్ అనాధవృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ, రామచంద్రారెడ్డి, మునీర్, రవి శంకర్ గౌడ్, షేక్షావలి, రామకృష్ణారెడ్డి, కటిక చంద్రశేఖర్, మణి గోపాల్ రెడ్డి, నిసార్ బాషా, మస్తాన్ రెడ్డి, అంజీ, రమేష్, మోహన్ పవార్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# గానుగపెంట హనుమంతరావుకు సత్కారం



గోపవరం మేజర్‌న్యూస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో ప్రముఖ సాహితీవేత్త విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావును మంగళవారం ఘనంగా సత్కరించారు. ఐదు దశాబ్దాలకు పైగా, విద్య, సాహిత్య ,పరిశోధన, సమాజ సేవారంగాలలో సాగిస్తున్న వి శేషమైన కృషికి గుర్తింపుగా ఈ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘ బద్వేల్ శాఖ అధ్యక్షులు డాక్టర్ డి. మీనాక్షి రెడ్డి, ప్రధాన కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య, కోశాధికారి గంగన్న, మండలాభివృద్ధి అధికారి రామకృష్ణయ్య, ఎస్‌టిఓ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

# భూ ఆక్రమణదారులపై గుండా యాక్టు అమలు చేయాలి

## మీడియా సమావేశంలో పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేట, మేజర్ న్యూస్ గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను, ఇతర ఆస్తులను ఆక్రమించి దర్జాగా సొమ్ము చేసుకున్న వారిపై పక్కాగా గుండా ఆక్ట్ చట్టాన్ని అమలు చేసి ఆక్రమణదారుల చెరలో ఉన్న గ్రామ పంచాయతీల భూములను తిరిగి గ్రామపంచాయతీ అనుభవంలో ఉన్నట్లుగా రికార్డుల్లో నమోదు చేయించాలని బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు తెలిపారు. స్థానిక బిజెపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఈనెల 23వ తేదీన అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలం మైసూరు వారిపల్లిలో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలకు సంబంధించిన భూములు ఆక్రమణలకు గురయ్యాయని ఆ భూములు నేటికీ ఆక్రమణదారుల చేతిలో ఉన్నాయని వాటిని తిరిగి తీసుకురావడానికి గుండా యాక్ట్ చట్టం తీసుకొస్తామని చెప్పారన్నారు ఇందుకు మొదటగా పవన్ కళ్యాణ్ ప్రత్యేక అభినందనలు చెబుతున్నానని తెలిపారు. రాష్ట్రానికి గతంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు పనిచేసినప్పటికీ గ్రామ పంచాయతీల ఆస్తులను కాపాడాలని ఎవరికి రాలేదన్నారు. గ్రామాభివృద్ధి దిశగా పయనిస్తున్న పవన్ కళ్యాణ్ ఒక్కరే లోతుగా ఆలోచించి ఈ నిర్ణయాన్ని తీసుకోవడం పట్ల రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచా యతీల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాజంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో దాదాపు అన్ని మండలాల్లో నీ గ్రామపంచాయతీలో గ్రామపం చాయతీ భూములను కొంతమంది ఆక్రమణదారులు దర్జాగా ఆక్రమించుకొని పెద్దపెద్ద భవనాలు కాంప్లెక్స్నులు నిర్మించుకున్నారని ఆరోపించారు. వీరితో పాటు గ్రామపంచాయతీ పరిధిలో నివసిస్తున్న మరి కొంతమంది ఆక్రమణ దారులు గ్రామీణ ప్రాంతంలో ప్రజా అవసరాలకు ఉపయోగపడే గ్రామపంచా యతీ భూములను కూడా ఆక్రమించుకొని రాజకీయ పలుకుబడితో వాటన్నిటిని దర్జాగా అనుభవిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని పంచాయతీలో పార్కులు, వాటర్ ట్యాంక్, పిల్లలు ఆడుకునేందుకు క్రీడా మైదానాలు, ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలు నిర్మించాలంటే గ్రామ పంచాయతీలో స్థలం కనబడటం లేదని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో జనాభా పెరిగి విస్తరణ పెరుగుతుంది ఇప్పుడున్న అవసరాల కంటే ఇంకా ఎక్కువ అవసరాలు ఉంటాయి కాబట్టి పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం మంచిదన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని జిల్లా కలెక్టర్లు తుంగలో తొక్కకుండా వెంటనే రెవెన్యూ అధికారుల ద్వారా గ్రామ పంచాయతీల్లో సర్వే చేయించి ఆక్రమణ దారుల చేతుల్లో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను గుర్తిం చి వాటినన్నింటినీ పంచాయతీకి అప్పగించి గ్రామ పంచాయతీల అభివృద్ధికి పాటుపడాలని బిజెపి డిమాండ్ చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ ,పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ, జీకే నాగరాజు, పట్టణ కార్యదర్శి పి రమణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర, బిజెపి నాయకులు పుల్లయ్య, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# చిట్టిఅన్నవరంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : శ్రీకృష్ణాష్టమిని పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం సాయంత్రం మదనపల్లి మండలం,స్థానిక చిప్పిలి గ్రామం చిట్టిఅన్నవరంలో వెలసిన శ్రీత్రిమూర్త్యాత్మక అనంత లక్ష్మీ సమేత శ్రీసత్య నారాయణ స్వామి దేవాలయం ప్రాంగణం నందు ఘనంగా శ్రీకృష్ణాష్టమి పర్వదిన వేడుకలను ఆలయ ప్రధాన అర్చకులు ఫణితేజ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ కంచేపల్లి అమరనాథ్ ప్రధాన కార్యదర్శి వైద్యం రామకృష్ణ శర్మ మరియు మదన పల్లె అఖిల బ్రాహ్మణ సేవా సమాఖ్య అధ్యక్షుడు అక్షింతల కుమారస్వామిలు తెలిపారు. ఇందులో భాగంగా అనఘాష్టమి వ్రత కార్యక్రమం శ్రీదత్తాత్రేయ స్వామి వారికి తైలాభిషేకం, గోపూజా కార్యక్రమం గీతా పారాయణం, శ్రీకృష్ణాష్టమి పర్వదిన పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధల నడుమ నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యనిర్వాహక సభ్యులు, ధర్మకర్తలు మునిగోటి శ్రీనివాస శర్మ,విరూపాక్షం దివాకర్, ఆలయ ప్రధాన అర్చకులు ఫణితేజ శర్మ, మహిళా సభ్యురాండ్లు వైద్యం సుబ్బలక్ష్మమ్మ, ఉమాలక్ష్మీ శర్మ, వైద్యం లలిత రామకృష్ణ శర్మ,వేదాంత సుచిత్ర,ఉప్పెనెల్లి విజయమ్మ,సరస గిరిజమ్మలు పాల్గొన్నారు.

# కోమటివాని చెరువుకట్టపై రోడ్లను వన్‌వేగా మార్చాలి

## తిరుపతిరావు గొల్లపూడి డిమాండ్



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లి నడిబొడ్డున ఉన్న కోమటి వాని చెరువుపైన క్రింది బాగాన ఉన్న రెండు రోడ్లుపై వాహనాల రాకపోకలను నియంత్రించి వన్ వేని అమలు చేస్తే కట్టపైన ప్రయాణం సురక్షితంగా ఉంటుందని టౌన్ అపెక్స్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు డిమాండ్ చేశారు. దీనిపై మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం కట్టపైన మాత్రమే వాహనాలు పోతున్నాయని, అవికూడా వేగంగా పోతూ వుంటాయని దీనివల్ల ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. కట్టపై ఇరువైపులా ఉన్న రక్షక పైపులు సక్రమంగా లేకపోవడం వలన ప్రమాదం జరిగితే అటు చెరువులోకి గానీ కట్టకిందికి గాని వాహనాలు పడిపోయి ప్రాణ నష్టం కలిగే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి కోమటివాని చెరువుపై వన్వే చేయవలసిందిగా మదనపల్లి టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అధ్యక్షులు గొల్లపూడి తిరుపతిరావు, కార్యవర్గ సభ్యులు కోరారు. రోడ్డుకు రెండు వైపులా ఉన్న రక్షక పైపులను పూర్తి స్థాయిలో అమర్చి ప్రమాదాల నుండి కాపాడవలసిందిగా అధికారులను కోరారు.

# గిరిజనుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

– కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి నటరాజ నాయక్ వినతి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : రాజంపేట పార్లమెంట్ పరిధిలో వెనుకబడిన గిరిజనుల సమగ్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతను అందించాలని టిడిపి రాజంపేట పార్ల మెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు తంబళ్లపల్లె నియోజకవర్గం పెద్దమండ్యం మండలం అవికే నాయక్ తాండ సర్పంచ్ నటరాజ్ నాయక్ కలసి వినతిపత్రాలు అందజేశారు. మంగళవారం అమరావతిలోని పార్టీ కార్యాలయం వద్ద కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు,టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిలను కలుసుకొని తాండాలలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకు వచ్చారు. అవికే నాయక్ తండ గ్రామ ప్రజలు పెద్దేరు ప్రాజెక్టు నుంచి వచ్చే నీటి ప్రవాహం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని నదికి బ్రిడ్జి కట్టాలని, గిరిజనులు గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయ భూ ములు సాగు చేసుకుంటున్నారని, వారికి భూపట పంపిణీ చేయాలని కోరారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంగా తండాల అభివృద్ధి అటకెక్కడం జరిగిందని, గిరిజనులు అభివృద్ధికి ఎలాంటి నిధులు మంజూరు కాలేదని,ఎస్టి హాస్టల్స్ నందు విద్యార్థులు సమస్యల వలయంలో విద్యను కొనసాగిస్తున్నారని వారికి విన్నవించారు. తం బళ్లపల్లి నియోజక వర్గంలో గిరిజన తండాలు అత్యంత వెనుకబడిన దయనీయ పరిస్థితుల్లో ఉన్నాయని,వీటి అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. శ్రీ హాస్టల్స్ నందు మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరడం జరిగిందని పేర్కొన్నారు. తంబళ్లపల్లి నియోజక వర్గంలో ఇంఛార్జ్ అని చెప్పు కుంటూ కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న జయచంద్ర రెడ్డిని మార్చి, మాజీ శాసనసభ్యులు జి.శంకర్ యాదవ్‌కి ఇంచార్జిగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జి.వెంకటరమణ, నారాయణ స్వామి రెడ్డి ఆనంద్ రెడ్డి పాలగిరి సిద్ధ,పోల్ మేనేజ్మెంట్ కన్వీనర్ కుడుము శ్రీనివాసులు,ప్రసాద్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మహదేవ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మనోహర్ నాయక్,నారా శ్రీనివాసులు పాల్గొన్నారు.

## దాసిరిపల్లె జయచంద్రారెడ్డిని తొలగించాలని వినతి





మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసిరిపల్లి జయచంద్రా రెడ్డిని ఇంచార్జుగా వెంటనే తొలగించాలంటూ తంబళ్లపల్లి నియోజకవర్గం ఆరు మండలాల అధ్యక్షులతోపాటు ముఖ్య నేతలు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు యాదవ్,కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు,టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024లో ఎన్నికల్లో పార్టీ అధినాయకత్వం జయచంద్రా రెడ్డికి టికెట్ కేటాయించిందని,ఆయన చురుకుగా పని చేయ నప్పటికీ నియోజకవర్గంలోని పార్టీ గెలుపు కోసం నాయకులు శక్తి వంచన లేకుండా పనిచేశారని, తృటిలో పార్టీ ఓటమి చెందిందని, ఆ తర్వాతనైనా జయచంద్రా రెడ్డి తన తీరు మార్చుకోలేదని అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆయన విధానాల పట్ల పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జయచంద్ర రెడ్డిని సత్వరమే తొలగించే అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,యువ నాయకుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశామన్నారు. కార్యక్రమంలో ఆరు మండాలల అధ్య క్షులు జిట్టా వెంకటరమణ,పాలగిరి సిద్ధ, నారాయణస్వామి రెడ్డి,ఆనంద రెడ్డి టౌన్ అధ్యక్షుడు బంగారు వెంకటరమణ, ఏఎంసీ ఛైర్మన్,క్లస్టర్ ఇంచార్జ్ పి.శ్రీనాథ్ రెడ్డి,తాలుకా పోల్ మేనేజ్మెంట్ కన్వీనర్ శ్రీనివాసులు, ప్రసాద్, వై.జి. రమణ, మాజీ ఎంపీపీ భూమిరెడ్డి,మాజీ జెడ్పీటిసి ఈశ్వరప్ప, మాజీ మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి, యూనిట్ ఇన్చార్జి రమణమూర్తి,రాజంపేట తెలుగు యువత అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, చెన్నకృష్ణ, ఎస్టీ సెల్ అధ్యక్షులు సర్పంచ్ నటరాజ్ నాయక్,సర్పంచ్ డి.ఆర్.వెంకటరమణా రెడ్డి,సర్పంచ్ సురేంద్ర, మండల కార్యదర్శులు శివానంద, వెంకటస్వామి, దేవరింటి కుమార్, సుకు మార్ తెలుగు రైతు అధ్యక్షుడు సుధాకర్ నాయుడు పాల్గొన్నారు.

# తేలుకాటుకు విద్యార్థి మృతి

రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట మండలం తోగురు పేటకు చెందిన పత్తూరు హేమంత్ (10) అనే విద్యార్థి తేలుకాటుతో మృతి చెందారు. రాజంపేట మన్నూరు లో ఒక ప్రైవేట్ స్కూల్లో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థికి తన ఇంటిలో తేలు కుట్టడంతో హుటాహుటిన రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. వారు కడప రిమ్స్‌కు రెఫర్ చేశారు. రిమ్స్‌లో వైద్యం తీసుకుంటూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు.

## విద్యార్థి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆకేపాటి



తేలుకాటుతో మృతి చెందిన రాజంపేట మండలం తొగురుపేటకు చెందిన విద్యార్థి హేమంత్ కుటుంబ సభ్యులను రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పరామర్శించారు. విషయం తెలుసుకున్న ఆకేపాటి ఆ గ్రామం చేరుకుని విద్యార్థి మృత దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఈ విషయంపై అన్నమయ్య కలెక్టర్ దృష్టికి, రెవిన్యూ అధికారులతో మాట్లాడి మృతుడి కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

# హార్సిలీ హిల్స్‌ను పర్యాటకంగా అభివృద్ధికి వేగవంతంగా చర్యలు

## ప్రముఖ ఒబెరాయ్ సంస్థ రూ. 200 కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు ప్రణాళికలు



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు హార్సిలీ హిల్స్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. హార్సిలీ హిల్స్‌లో పర్యాటకరంగ అభివృద్ధి నిమిత్తం తీసుకోవాల్సిన చర్యలపై మంగళ వారం అధికారులతో కలిసి కలెక్టర్ హార్సిలీ హిల్స్‌లో క్షేత్రస్థాయిలో పర్యటిం చారు. ఈ సందర్భంగా హార్సిలీ హిల్స్ భవనంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ హార్సిలీ హిల్స్‌లో అడ్వెంచర్ టూరిజం, ట్రెకింగ్, క్లాంపింగ్ అన్నిటికి అనుకూలంగా ఉంది. ముఖ్యమంత్రి సూచ నల మేరకు ఒబెరాయ్ సంస్థ ప్రతినిధులు ఈరోజు ఇక్కడికి విచ్చేశారు. ఇక్కడ అన్ని రకాల వసతులు వారికి ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రభుత్వం జిల్లా యం త్రాంగం చూపుతున్న చొరవ, సహకారం పట్ల వారు సంతృప్తి వ్యక్తపరి చారు. ఒబెరాయ్ సంస్థ బోర్డు సమావేశంలో చర్చించి రాబో యే రెండు నెలల్లో ఇక్కడ నిర్మాణాలు ప్రారంభించాలనే ఆలోచనను వ్యక్తం చేశారు. ఇందుకు జిల్లా యం త్రాంగం దగ్గర ఉండి అన్ని రకాలుగా వారికి పూర్తి సహకారం అంది స్తుంది. దాదాపు 200 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు వారు ప్రణాళికలు వేసుకొని

**అడ్వంచర్ టూరిజం, ట్రెకింగ్ అన్నిటికి హార్సిలీ హిల్స్ అనుకూలం**

**జిల్లాలో సర్క్యూట్ టూరిజం ఏర్పాటుకు గల అవకాశాలపై దృష్టి**

### కలెక్టర్ శ్రీధర్ చామకూరి

ముందుకు వస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. మన ప్రాంతం హార్సిలీ హిల్స్‌లో చక్కగా పర్యాటకం అభివృద్ధి చెందడానికి, అనుబంధ రంగాల ఆదాయం వృద్ధి, ఉపాధి పెరగడానికి ఇక్కడ ఎంతో ఉప యోగంగా ఉంటుంది. మనకు హార్సిలీ హిల్స్‌తో పాటు ఒక సర్క్యూట్ టూరిజం కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. గుర్రంకొండ కోట, వెలిగల్లు రిజర్వా యర్, రాజంపేట తాళ్లపాక అన్నమాచార్యలను కలుపుతూ అటు తిరుపతి ఇటు బెంగళూరు ఇటుపక్క కడపను కలుపుతూ ఒక సర్క్యూట్ ఏర్పాటు చేసుకొని...





పర్యాటకం అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సూచనలు చేసి ఈ ఒబెరాయ్ గ్రూపు ద్వారా త్వరగా ఇక్కడ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోమని ఆదేశించడం జరిగింది. అందులో భాగంగానే నేడు ఉన్నత అధికారులతో కలిసి సందర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఒబెరాయ్ సంస్థ దశలవారీగా 200 కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. హెలిపాడ్ సర్వీస్ పెట్టేందుకు గల అవకాశాలను కూడా వారు పరిశీలిస్తున్నట్లు అభిప్రాయం వ్యక్తపరిచారు. తిరుపతి, బెంగళూరుకు వచ్చిన వివిఐపీలు ఇక్కడికి వచ్చే అవకాశం ఉందనేది వారి ఆలోచన. ఇక్కడ ఏ విధంగా అభివృద్ధి చేయాలనే అంశంలో వారి సంస్థ ఆర్కిటెక్ట్ కూడా హార్స్లీహిల్స్ కు వచ్చి పరిశీలించి వెళ్ళారు. నీటి సమస్యను అధిగమించేందుకు కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, జిల్లా టూరిజం అధికారి నాగభూషణం, టూరిజం ఆర్డీ, ఓబెరాయ్ ప్రతినిధులు శంకర్, వినోద్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ అవినాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

## 80 మంది అనాధ వృద్ధులు వికలాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్ సేవలు అభినందనీయం






పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల పులివెందుల జగన్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదినోత్సవ సంద ర్భంగా 4వ వార్డ్ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యం లో దాదాపు 80 మం ది అనాథవృద్ధులకు,వికలాంగుల కుటుంబాలకు నిత్యావసర సరుకుల, భారీ కేక్ కటింగ్ చేసి వైయస్ అవినాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. వాటిలో భాగంగా కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి 40 వ జన్మదినోత్సవ సందర్భంగా స్థానిక భాకరాపురం లో ఉన్న జగన్ క్యాం ప్ కార్యాలయంలో జే సి యస్ ఇంఛార్జి 4 వ వార్డ్ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ సొంత నిధులతో వైకాపా ప్రముఖుల ఆధ్వర్యములో భారీ కేక్ కటింగ్, వికలాంగులకు అనాథ వృద్దులకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం ముఖ్య అతిథులుగా విచ్చేసిన మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, ఛైర్మెన్ వరప్రసాద్,వ్యక్తిగత కార్యదర్శి రాఘవ రెడ్డి చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు వీరా రెడ్డి, రంగాపురం మధు, చంద్రమౌళి, బలిజ సంఘం చైన్ ప్రసాద్, బాబయ్య, దేవాలయ చైర్మన్ బాటరీ ప్రసాద్ ,నూరుల్ల,కోళ్ల భాస్కర్ ,రాజశేఖర్ రెడ్డి,కో ఆప్షన్ చంద్రమౌళి, హేమలత,మెకానిక్ శేఖర్, వికలాంగుల నెట్వర్క్ రఘునాథ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, కనక గంగాధర్, కృష్ణమూర్తి, జస్వంత్ రెడ్డి, సంపత్,శ్రీరాములు,తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రులతో భేటి అయిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి





పులివెందుల మేజర్న్యూస్ : వెలగపూడి సచివాలయం నందు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అని తని మంగళవారం పులివెందుల నియోజకవర్గంలోని ఇరిగేషన్ సమస్యలను, మంత్రి దృష్టికి తీసు కెళ్లి పరిష్కరించాలని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి కోరడం జరిగింది. వాటిలో భాగంగా మం త్రులను మర్యాదపూర్వకంగా కలిసి పులివెందుల నియోజకవర్గంలోని ఇరిగేషన్ సమస్యల వారి దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వాటి వివరాలు పై మంత్రులు సాను కూలంగా స్పందించి త్వరలోనే ప్రభుత్వానికి తెలియపరచి సమస్య పరిష్కా రానికి మార్గం చూపుతామని బీటెక్ రవికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ జన్మదిన రామాలయానికి 10,116 రూపాయలు వితరణ

### రాజారెడ్డి రజక కాలనీలో ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప ఆధ్వర్యంలో రాజారెడ్డి రజక కాలనీ లో కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి 40 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా వైసీపీ నాయకులు వైయస్ మదన్ మోహన్ రెడ్డిగారి చేతులమీదుగా భారీ కేక్ కట్ చేసి అభిమానులు, కార్యకర్తలు, ప్రజలకు పంచి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం శ్రీ రాముల వారి దేవాలయం కి అవినాష్ రెడ్డి జన్మదినం సందర్బంగా 10,116/- రూపాయలు వితరణ చేశారు. ఈ కార్య క్రములో రసూల్, మౌళి, కుళ్లాయప్ప, రఫీ, పవన్, మోహన్, రవి, రజక సంఘ నాయకులు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు

## రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రితో బీటెక్ రవి భేటీ



పులివెందుల, మేజర్‌న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వర్యులు ఆనం రామనారాయణరెడ్డిని వారి ఛాంబర్లో మర్యాదపూర్వకంగా పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి మంగళవారం కలవడం జరిగింది. ఈ సందర్భంగా పులివెందులలో నియోజకవర్గంలో దేవాదాయశాఖకు సంబంధించిన సమస్యలను దేవదాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా దేవదాయ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించి పులివెందుల నియోజకవర్గంలో ఉన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో ఎంపీ జన్మదిన వేడుకలు



వేంపల్లె మేజర్‌న్యూస్: స్థానిక గండిరోడ్డులోని మధర్ థెరిస్సా వృద్ధాశ్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. మంగళవారం చక్రాయపేట మండలం వైకాపా నేత లోమడ రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో అనాధవృద్ధులకు అన్నదానం చేశారు. అలాగే పండ్లు, స్వీట్లు అందజేశారు. ఎంపిటిసి బాలకృష్ణ, చక్రాయపేట సర్పంచ్ హర్షద్, గండి కొవ్వూరు సర్పంచ్ కిరణ్ కుమార్ రెడ్డి, సుబ్బారెడ్డి, ప్రతాప్, అమీర్, శేషారెడ్డి, మధు, అమ్ములు, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

### మలేరియా అధికారి సిద్దయ్య



వేంపల్లె మేజర్‌న్యూస్: మలేరియా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పులివెందుల మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య సూచించారు. మంగళవారం తాళ్లపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో రక్తపూతలు, వెక్టర్ కంట్రోల్, డ్రైడే తదితర అంశాలపై ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య కార్యకర్త ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతలు సేకరించి వారానికి మూడుసార్లు ల్యాబ్‌కు అందజేయాలని కోరారు. మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికిత్స అందించాలన్నారు. అలాగే ఆ గ్రామంలో ఫీవర్, లార్వా సర్వేలు చేపట్టాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు స్వాతిసాయి, సిహెచ్ఓ వెంకటరత్నం, హెచ్ఇఓ బాబా ఫక్రుద్దీన్, సూపర్వైజర్లు వెంకట లక్ష్మమ్మ, అరుణాదేవి, టెక్నీషియన్ హరిప్రసాద్ పాల్గొన్నారు.

## ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ కార్యక్రమం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక మండలం లోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యం లో ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ కార్యక్రమం లో చురుకైన మరియు ఆరోగ్యకరమైన జీవనశైలని పెంపొందించుకొనుటకు ప్రతి ఒక్కరూ ప్రతిరోజు కనీసం 30 నిమిషాల పాటు మన ఆరోగ్యం కోసం ,ఫిట్నెస్ కోసం కేటాయించి యోగా, శ్వాస గట్టిగా పిలుచుకొని, వదల వలసినదిగా అంతేకాకుండా చిన్నపాటి ఎక్సర్సైజులు ,యోగ చేయవలసినదిగా అలాగే ప్రతి ఒక్కరికి తెలియజేస్తామని ఆరోగ్య సిబ్బంది ప్రతిజ్ఞ చేయడమైనది. ఈ కార్యక్రమంలో సీ హె చ్ ఓ కృష్ణమ్మ సూపర్ వైజర్ బి ఏ వర ప్రసాద్ సీనియర్ అసిస్టెంట్ మధు హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ ఏ యన్ యం లు సుజాత ప్రమీల యశోద అరుణ వేద మేరీ నాగ సుహాసిని జ్యోతి సుమలత నాన్సీరాణి దీప్తి గాయత్రి ఉమ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన డ్రైవర్లకు మూడు రోజుల జైలు శిక్ష

పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి వాహనాలను తనిఖీ చేయు సమయంలో బాలసాని వెంకటనారాయణ కాశినయన మండలం, మరియు చీమల దీన్నే చంద్రయ్య పోరుమామిళ్ల మండలం ఇరువురు మద్యం సేవించి వాహనాలు నడుపుచున్నట్లు గమనించి బ్రీత్ అనలైజర్ తో తనిఖీ చేసి వారు మద్యం సేవించి వాహనం నడుపుచున్నట్లు నిర్ధారించి కేసులు నమోదు చేశారు. వీరిని మంగళవారం బద్వేల్ కోర్టుకు హాజరుపరచగా బద్వేల్ జడ్జి గాయత్రి మూడు రోజుల జైలు శిక్ష వేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ విధంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన వారి పైన కేసులు నమోదు చేసి వాహనాలను స్వాదినం చేసుకుని కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## ఎస్సీ జన సంఘం కడప జిల్లా నూతన కమిటీ



ప్రొద్దుటూరు రూరల్, మేజర్‌న్యూస్: కడప జిల్లా ఎస్సీ జన సంఘం నూతన కమిటీ ని మంగళవారం సాయంత్రం స్థానిక అమృత నగర్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఎస్సీ జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పసుపులేటి శివకృష్ణ మాట్లాడుతూ కడప జిల్లా నూతన కమిటీ ఎంపికలో భాగంగా జిల్లా ఉపాధ్యక్షుడిగా పసుపులేటి చంద్రబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పున్నం పామిలేటి, ప్రొద్దటూరు మండలాధ్యక్షునిగా అమ్మనివాళ్ళు కొండయ్య, అనుబంధ బీసీ సంఘం అధ్యక్షునిగా ఎక్కలూరు రాముడు లను ఎన్నుకున్నామని తెలిపారు. సంఘ రాష్ట్ర అధ్యక్షులు రాజు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పసుపులేటి శివకృష్ణ లు నూతన కమిటీలో ఎన్నుకోబడిన నాయకులు మాట్లాడుతూ సంఘం మాకు ఇచ్చిన బాధ్యతను కచ్చితంగా నిర్వర్తిస్తామని అలాగే ఎన్నుకున్న రాష్ట్ర సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వద్దు

### తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ, ఎస్ఐ,

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ళ పట్టణం నందు వాహనాలు అతివేగంగా నడుపుచు, ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్న మైనర్ బాలుర నుండి వాహనాలను మంగళవారం పోలీసులు స్వాదినం చేసుకుని పోరుమామిళ్ళ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. అనంతరం సదరు మైనర్ బాలుర తల్లిదండ్రులను పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఎస్సై కొండారెడ్డి ల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడమైనది. వాహనాలు అతివేగంగా నడిపి ప్రమాదాలకు కారణం అవుచున్న బాలుర పైన అలాగే మైనర్ బాలురకు వాహనం ఇచ్చిన వాహన యజమానులపైన, వారి తల్లిదండ్రులపైన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ మరియు ఎస్ఐ లు హెచ్చరించారు.



# ప్రజల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత

## ఉచిత వైద్య శిబిరంలో
## రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి..

కమలాపురం, మేజర్‌న్యూస్ : ప్రజల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇస్తున్నారని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే మా లక్ష్యం అని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అన్నారు, కమలాపురం టిడిపి కార్యాలయం ఆవరణంలో మంగళవారం గ్రీన్ కో సమస్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు, ఈ సందర్భంగా పుత్తా మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగా ఉంటుందని అన్నారు, ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్తిస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ప్రజల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యతిస్తున్నారని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని అన్నారు, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్న డాక్టర్లను అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, ఇంకా అధిక సేవలు అందించాలని ఆయన తెలిపారు, ప్రజలు కూడా ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వారికి అవసరమైన చికిత్సలు పొందవచ్చునని అన్నారు, ప్రజలు తమ ఇంటి పరిషరాల ప్రాంతాలను పరిశుభ్రమించుకోవాలని అప్పుడే ఎలాంటి రోగాలు రావని ఆయన తెలిపారు, చిన్న పిల్లలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు, గతంలో కూడా ఇలాంటి ఉచిత శిబిరాలు ఎన్నో ఏర్పాటు చేశామని ప్రజల స్పందన బాగుంది అన్నారు, ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతము ఈ ఉచిత వైద్య శిబిరంలో 600 వందల మంది పైగా రోగులకు చికిత్సలు చేయించుకున్నారన్నారు, ఉచిత శిబిరంలో మోకాళ్ళ నొప్పులకు – బిపి – షుగర్ – రక్త పరీక్షలు – కిళ్ల నొప్పులకు –



కంటి పరీక్షలు – మిగతా అన్ని రకాల జబ్బులకు వైద్య శిబిరం అందించాలన్నారు, ఉచితంగా మందులు పంపిణీ చేశారు, అంతే కాకా దాదాపు 350 మందికి పైగా కంటి పరీక్షలు ఉచితంగా చేయించుకున్నారు, అక్కడే అద్దాలు కూడా పంపిణీ చేశార అని తెలిపారు, ఈ కార్యక్రమంలో – గ్రీన్ కో పౌండషన్ మేనేజర్ విశ్వనాథయ్య ఏ జి ఎం రమేశ్వర రావు, ఏ ఎం వేణు అకౌంట్ టెడ్లు – వెంకట్ అబ్దుల్ పౌండషన్ డాక్టర్లు మరియు టిడిపి నాయకులు వాసుదేవ రెడ్డి ఖాదర్ బాషా ,శంకర్ సుబ్బారెడ్డి దివాకర్ రెడ్డి జంపాల నరసింహారెడ్డి రాఘవరెడ్డి నబి రసూల్ రెడ్డి కరీం శంకర్ యాదవ్ ఎల్లారెడ్డి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : శ్రీ మహావిష్ణువు అవతారాలలో ఒకటైన శ్రీకృష్ణుని జన్మాష్టమి శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక శివాలయం సమీపంలోని శ్రీకృష్ణాలయంలో అగరంగ వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాత:కాలం 3 గంటలకు సుప్రభాతసేవ, 4 గంటలకు అభిషేకాలు, అలంకారాలు, 6 గంటలకు స్వామి వారి దర్శనము, 8 గంటలకు అర్చనలు, నక్షత్ర హారతి, పూర్ణాహుతి నిర్వహించి, 10 గంటలకు లోకకళ్యాణార్థం రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ కళ్యాణం, తదుపరి యాదవ సేవా సంఘ సన్మానం నిర్వహించారు. తదుపరి భక్తులకు భోజన కార్యక్రమం, మధ్యాహ్నం 2 గంటలకు ఉట్టికార్యక్రమం నిర్వహించారు. ఉట్టి కొట్టిన విజేతకు బహుమతి ప్రధానం చేశారు. సాయంత్రం 4 గంటలకు రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణుని పట్టణోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో పాటుగా కోలాటం ఏర్పాటు చేశారు. ఈ కోలాటంలో కృష్ణాలయం పాలకమండలి ఛైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ నృత్యం చేయడం విశేషం. అదేవిధంగా చెక్క భజన, సినీ నటుల డూప్ లతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, పెద్ద సంఖ్యలో స్వామి వారి భక్తాదులు, ప్రజలు పాల్గొన్నారు.

# అవగాహన సదస్సులు నిర్వహించండి

## ముఖ్య సభ్యుల సమావేశంలో
## జాతీయ చైర్మన్ కాసల కోనయ్య



కడప మేజర్ న్యూస్ : ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంగం గ్రా కడప జిల్లా సభ్యులకు సమావేశం నిర్వహించిన జిల్లా చైర్మన్ లోకేష్, గ్రా జిల్లా ముఖ్య సభ్యుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రా వ్యవస్థాపకులు జాతీయ చైర్మన్ కాసల కోనయ్య, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రా సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ గుర్తింపు కార్డు పొందాలని తెలిపారు, జిల్లా చైర్మన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించుకొని హక్కుల గురించి తెలుసుకొని ప్రజలకు అవగాహన సదస్సుల ద్వారా హక్కుల గురించి తెలపాలన్నారు, గ్రా సంస్థలో నూతన సభ్యుల చేరికలపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టి పనిచేయాలని కోరారు, సభ్యులకు ఎవరికైనా ఎటువంటి సమస్య ఉన్న నాకు తెలపాలన్నారు, సెప్టెంబర్ నెల 11వ తేదీన అనంతపురంలో గ్రా వార్షికోత్సవ వేడుకలు జరుగుతున్నాయి కాబట్టి, కడప జిల్లా నుంచి అన్ని క్యాడర్లకు సంబంధించిన సభ్యులంతా వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు, గ్రా సభ్యులకు పలు సూచనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక విభాగ చైర్మన్ తాళ్లపాక ఓబులేష్, రాష్ట్ర ఈసీ మెంబర్ పాశం రవికుమార్, రాయలసీమ రీజినల్ చైర్మన్ సురేష్ బాబు, రాయలసీమ వర్కింగ్ చైర్మన్ రామకృష్ణ , రాయలసీమ మీడియా విభాగ చైర్మన్ జి రాఘవ, రాయలసీమ కోఆర్డినేటర్ సుబ్బరామయ్య జిల్లా మహిళా విభాగ చైర్పర్సన్ శిల్పా రెడ్డి , జిల్లా మైనార్టీ విభాగ చైర్మన్ జాకిర్, జిల్లా మైనార్టీ విభాగ వైస్ చైర్మన్ గౌస్, కడప మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రామయ్య, కమలాపురం ప్రధాన కార్యదర్శి చెన్నకేశవులు గ్రా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో వేద పండితులతో ఆశీర్వాదం తీసుకుంటున్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : స్థానిక పట్టణం లోని శ్రీ కృష్ణాలయం నందు.. శ్రీకృష్ణాలయ యాదవ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో వైఎస్ఆర్సిపి బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు మరియు శాసనమండలి సభ్యులు ఆర్. రమేష్ యాదవ్ మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా స్వాగతం పలికి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనం పొందారు.

# వృద్ధాశ్రమంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ కడప పార్లమెంటు సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం ప్రొద్దుటూరు పెన్నా నది ఒడ్డున గల విశ్వ ప్రేమ వృద్ధ శరణాలయం నందు మాజీ శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ సోదర సమానుడైన ఎంపి అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలను వృద్ధుల మధ్య నిర్వహించడం ఆనందకరమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, మాజీ ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ రాజారాం రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి, ప్రొద్దుటూరు మండలాధ్యక్షుడు శేఖర్ యాదవ్, జిల్లా జెసిఎస్ కన్వీనర్ కల్లూరు నాగేంద్ర రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు వైఎస్ఆర్సిపి నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గ్రోపింగ్ క్రీడలలో బంగారు పతకం: ప్రిన్సిపాల్ తులసమ్మ

కమలాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు గ్రూపింగ్ పోటీలలో బంగారు పతకంతో పాటు సిల్వర్ మోడల్ కూడా సాధించారని ప్రిన్సిపాల్ తులసమ్మ తెలిపారు మంగళవారం ఆమె మాట్లాడుతూ ఈనెల 25 26 తేదీలలో రేణిగుంటలో జరిగిన పాఠశాల స్థాయి క్రీడా పోటీలలో కమలాపురం గురువులు పాఠశాలకు చెందిన జె చందన ప్రియ గోల్డ్ మెడల్ సాధించగా మల్లిక పూజిత మల్లేశ్వరి సిల్వర్ మోడల్ సాధించారని మరో 8 మంది విద్యార్థులు పథకాలు సాధించాలని తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ తులసమ్మ తో పాటు వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి నరస మ్మ పీఈటి చంద్ర కళావతి సావిత్రి మరియు ఉపాధ్యాయులు సిబ్బంది పిల్లలకు అభినందనలు తెలియజేసారు .



# ఘనంగా వైయస్ అవినాష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



తొండూరు,మేజర్‌న్యూస్ : కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా మంగళవారం తొండూరు మండల పరిధిలోని మదూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన చెన్నకేశవ స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించార్ను కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైయస్ ఆర్ సిపి తొండూరు మండల ఇన్చార్జి వైఎస్ మధన్మోహన్ రెడ్డి ,మండల అధ్యక్షుడు భూమిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. కేక్ కట్ చేసి అవినాష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైయస్ అవినాష్ రెడ్డికి ప్రవసాంద్రులంటే ప్రత్యేక అభిమానమని,వాళ్ల సమస్యలు ఏమైనా ఆయన దృష్టికి వెళితే వెంటనే స్పందించి పరిష్కరించడానికి కృషి చేస్తారని వారు పేర్కొన్నార్ను కరోనా కష్టకాలంలో గల్ఫ్‌లో ఉన్న ప్రవాసాంద్రులను ఆదుకున్న గొప్ప వ్యక్తి అవినాష్ రెడ్డి అని భూమిరెడ్డి రవీంద్రారెడ్డి కొనియాడార్ను కార్యక్రమంలో అగదూరు ఎంపిటీసీ కొప్పల శివశంకర్ రెడ్డి మండల పరిశీలకుడు బండి రామముని రెడ్డి మదూరు ఎంపిటిసి సూదినేని విజయం శంకర్ సర్పంచ్ ముక్కోటి విజయ గోపాల్ సైదాపురం సర్పంచ్ పి ఓబుల్ రెడ్డి అంకిరెడ్డి సురేష్ రెడ్డి, దాసరి శశికాంత్ రెడ్డి. కొప్పుల బంగారు మునెయ్య తదితర వైయస్ ఆర్‌సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై దాడులు

## పులివెందుల అర్బన్ ఇన్స్పెక్టర్ జీవన్ గంగానాథ్ బాబు




పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అర్బన్ సీఐ జీవన్ గంగానాథ్ బాబు పేర్కొన్నారు. వాటిలో భాగంగా పులివెందుల పట్టణంలో నిన్నటి దినం పేకాట స్థావరాలపైన దాడి చేసి జూదరులను అరెస్ట్ చేసిన సందర్భంగా పులివెందుల అర్బన్ ఇన్స్పెక్టర్ జీవన్ గంగానాథ్ బాబు మాట్లాడుతూ పులివెందుల లో మట్కా, గ్యాంబ్లింగ్, విద్యార్థినులు మరియు మహిళలపై అసభ్యంగా ప్రవర్తించే వారిపై అదేవిధంగా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఈలాంటి కార్యక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని, సమాజంలో 3 శాతం వ్యక్తులు మాత్రమే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తూ వుంటారని అవిధంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారిపై అయినా కఠిన చర్యలు తీసుకుంటామని మిగిలిన 97 % సామాన్య ప్రజలతో స్నేహభావం తో మెలుగుతాము అని వారికి ఏదైనా సమస్యలు వున్నా నిర్భయంగా పోలీస్ స్టేషన్ కు వచ్చి పోలీస్ సేవలను ఉపయోగించుకోవాలని, పులివెందుల పోలీస్ వారమైన మేము ఎప్పటికీ అందుబాటులో వుంటామని పులివెందుల అర్బన్ ఇన్స్పెక్టర్ తెలియ జేశారు.

# 108 సేవలు సద్వినియోగం చేసుకోవాలి

తొండూరు, మేజర్‌న్యూస్: తొండూరు మండలంలో అత్యాధునిక సౌకర్యాలతో 108 వాహనం అందుబాటులో ఉంది. మండల ప్రజలు ఏ సమయంలో నైనా అంబులెన్స్ వాహనాన్ని ఉపయోగించుకోగలరని కడప జిల్లా మేనేజర్ సురేంద్ర కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు కాన్పు కోసం,తర్వాత వచ్చే సమస్యలు, చిన్నపిల్లలకు, అనేమియా (రక్తం తక్కువ)ఐరన్ సుక్రోజ్ కేసు లు కడుపునొప్పి, డైయేరియా,వాంతులు,మోషన్స్, జ్వరం, పాముకాటు, తేలుకాటు, యాక్సిడెంట్లు, మూర్చలు, బి.పి,షుగర్ రోగులు,గుండె జబ్బులు,డయాలసిస్, క్యాన్సర్గరియు రక్త మార్పిడి,ఇతర ఆరోగ్య సమస్యలు, అత్యవసరమైన వారికైనా ప్రథమ చికిత్స పొందుతూ ఆసుపత్రికి తరలించేందుకు 108ను వాడుకోవచ్చున్నారు. చిన్నపిల్లల 108 సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి. వాటి సేవలు కూడా ఉపయోగించు కోవాలని మా మనవి మేము 24 గంటలు అందుబాటులో ఉంటామన్నారు. ఒక వేల 108 నెంబర్ అందుబాటులో లేకపోతే మరియు పని చేయకపోతే 8331033006కు ఫోన్ చేసిన 108 సేవలను పొందండి. మరియు చిన్నపిల్లల అంబులెన్సు నెంబర్లు 8331033001, 8331033005 సంప్రదించండి.

# శాంతి భద్రతల పరిరక్షణపై నిఘా పెంచాలి



తొండూరు, మేజర్‌న్యూస్: ఇటీవల పులివెందుల రూరల్ సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టి ఎల్ వెంకటరమణని ఎస్సీ సెల్ తొండూరు మండల అధ్యక్షుడు మిద్దె మురళి,మిద్దె వేణుగోపాల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలోని శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. అనంతరం సిఐ వెంకట రమణ మాట్లాడుతూ గ్రామాలలో చిన్న చిన్న సమస్యలు వచ్చినప్పుడు వాటిని పెద్దగా చేసుకోకుండా తమ దృష్టికి తీసుకువస్తే వాటికి తగ్గ పరిష్కారాలు చూసి పరిష్కరిస్తామని అయన తెలిపారు.

# సక్రమంగా పంట నమోదు చేయండి

## మండల వ్యవసాయ అధికారి రాజేంద్ర ప్రసాద్



వేంపల్లె మేజర్ న్యూస్: ఈ నమోదుపై ఎలాంటి అవకతవకలు జరగకుండా సక్రమంగా పంట నమోదు చేయాలని మండల వ్యవసాయ అధికారి రాజేంద్ర ప్రసాద్ ఆదేశించారు. మంగళవారం మండలంలోని ఆయా రైతు సేవ కేంద్రాల్లో జరుగుతున్న ఈ పంట నమోదుపై ఆయన పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడుతూ ఈ పంట నమోదు, ఈకేవైసి వచ్చే నెల 15 వరకు చేసుకోవచ్చని, రైతులు విధిగా పంట నమోదు చేసుకోవాలన్నారు. అలాగే అమ్మగారిపల్లిలో సాగుచేసిన వేరుశనగ పంటను పరిశీలించారు. పంటలో బెట్ట పరిస్థితి ఎక్కువుంటే అక్కడ 2 శాతం యూరియా పిచికారీ చేయాలన్నారు. దీంతో 7-10 రోజుల వరకు బెట్టను తట్టుకుంటుందన్నారు. రైతు సేవ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిడిఎస్ ఉద్యోగుల ప్రోమోషన్ పోస్ట్‌మాన్ ఢిల్లీ ఫలితాలు వెంటనే విడుదేయాలి: యన్‌యుజిడిఎస్ సెక్రెటరీ

జమ్మలమడుగు రూరల్ మేజర్‌న్యూస్ : ప్రొద్దుటూరు గ్రామీణ తపాలా ఉద్యోగుల యూనియన్ యన్‌యుజిడిఎస్ సెక్రటరీ కుళ్ళయప్ప మాట్లాడుతూ. గ్రామీణ తపాలా ఉద్యోగులు జిడిఎస్ నుండి పోస్ట్ మన్, ఎంటియస్ 2022,2023 మిగిలిన ఢిల్లీ సర్కిల్ ఖాళీల పోస్ట్‌లను మిగిలిన రాష్ట్రాల జిడిఎస్‌ల నుండి పూర్తి చేయడానికి అప్లికేషన్ లు తీసుకొని సంవత్సరం దాటిన మెరిట్ ఫలితాలు లిస్ట్ వెల్లడించక పోవడం చాలా దారుణమని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ వెంటనే జిడియస్ పరిస్థితులను అర్థం చేసుకొని గ్రామీణ తపాలా ఉద్యోగుల అహర్నిషల కష్టం గుర్తించి వెంటనే ఫలితాలు వెల్లడించాలని కోరారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోని ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలను ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ చిత్రా, ప్రభావతి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా పాఠశాలలో ఇలాంటి పండుగలు నిర్వహించి వాటి సారాంశాన్ని గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేస్తామని చెప్పారు. అనంతరం చిన్నారి, విద్యార్థిని, విద్యార్థులతో శ్రీకృష్ణుని వేషధారణలో సాంస్కృతి కార్యక్రమాలు, మరియు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో, చిన్నారుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# మండల కార్యాలయంలో ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ



సింహాద్రిపురం మేజర్ న్యూస్ : సింహాద్రిపురం మండల కార్యాలయంలో మంగళవారం ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ప్రతిజ్ఞ చేస్తూ చురుకైన మరియు ఆరోగ్యకరమైన జీవన శైలి పెంపొందించడానికి నా ఫిట్నెస్ మరియు ఆరోగ్యం కోసం ప్రతిరోజు 30 నిమిషాలు కేటాయిస్తానని, నా కుటుంబ సభ్యులు స్నేహితులు పొరుగు వారిని ఫిట్గగా మరియు ఆరోగ్యంగా ఉండేలా ప్రోత్సహిస్తానని, ఫ్విట్ ఇండియా మొబైల్ యాప్ లో ఫిట్నెస్ అసెస్ మెంట్ పరీక్షను క్రమం తప్పకుండా అనుసరిస్తానని మేము ప్రతిజ్ఞ చేయుచున్నామని తెలియజేశారు.

# నేటి సమాజానికి రామాయణమే మార్గదర్శకం

## డా.. చింతకుంట శివారెడ్డి

కడప కల్చరల్ మేజర్‌న్యూస్: ఆధునిక సమాజంలో జరుగుతున్న దురాగతాలను రూపుమాపే శక్తి రామాయణ కావ్యానికుందని, రామ లక్ష్మణ భరత శత్రుఘ్నుల సోదరప్రేమ, రాముని పితృవాక్యపాలనదక్షత, సీతారాముల అన్యోన్య దాంపత్యం, హనుమంతుని శిష్యరికం వంటి అనేక అంశాలకు నెలువైన 'రామాయణం' నేటి సమాజానికి మార్గదర్శి లాంటిదని డా చింతకుం ట శివారెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో హిందూ ధర్మప్రచార పరిషత్, కడపశాఖ తరపున తి తి దే సూపరిడెంట్ ఇ ఢిల్లీరెడ్డి, ప్రోగ్రాం అసిస్టెంట్ టి.గోపీబాబు పర్యవేక్షణలో ఏర్పాటుచేసిన ధార్మిక ప్రసంగాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం కడప పట్టణం లోని విశ్వనాథపు రంలో ఉన్న శ్రీ గణపతి సచ్చిదానంద ఆశ్రమంలో ధార్మిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 'వాల్మీకి రామాయణం – సమకాలీన సమాజం' అనే అంశంపై డా.చింత కుంట శివారెడ్డి ప్రసంగించారు. ఆయన తన ప్రసంగంలో రామా యణంలో ప్రతి పాత్ర ఒక గొప్ప సందేశాన్నిచ్చేలా వాల్మీకి మహర్షి తీర్చిదిద్దారన్నారు. రామాయణం అన్ని కాలాలకు కూడా ఒక మార్గదర్శక గ్రంథమన్నారు. ఆధునిక కాలంలో తల్లిదండ్రులపై ప్రేమలేక పోవడం వల్ల వృద్ధాశ్రమాలు పెరుగు తున్నాయని, అన్నదమ్ముల మధ్య అనుబంధం తగ్గి శత్రువులుగా ప్రవర్తిస్తున్నారని చెప్పారు భార్యాభర్తలమధ్య అన్యోన్యత తగ్గిపోయి విడాకులవరకు వెళుతున్నారని ఇటువంటి సమాజానికి రామాయణంలోని మానవతా విలువలు ఆదర్శణీయమని, ఆచరణీయ మ్యెనవన్నారు.ఈ కార్యక్రమంలో దత్తాత్రేయస్వామి ఆలయ ప్రధాన అర్చకులు భాస్కరస్వామి, విశ్వనాథపురం భక్తులు పాల్గొన్నారు.